SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతో సహా)

	విజయవాడ రూ. పై.	మద్రాసు రూ. పై.
సంవత్సర చందా	64—50	78—00
అర్ధ సంవత్సరం	32—25	36—50
3 నెలల చందా	16—50	18—25
నెల చందా	5—50	6—25

303972

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 21—2—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 నం. 317 6 పుటలు 16 పైసలు మద్రాసులో 2 పైసలు మొత్తం 18 పైసలు



చైనా నాయకులతో చర్చలవల్ల నూతన శకారంభం: నిక్సన్ ఆశాభావం

పెకింగ్ యాత్ర ప్రపంచశాంతికి దోహదం కాగలదని అమెరికా అధ్యక్షుని విశ్వాసం

నేడే చైనా-అమెరికా నాయకుల చర్చలు ప్రారంభం

గువామ్, ఫిబ్రవరి 20.

తమ చైనా పర్యటన మొత్తం ప్రపంచంలో నూతన శకానికి నాంది కాగలదన్న ఆశాభావాన్ని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడిక్కడ వ్యక్తం చేశారు.

హొనోలులు నుంచి నేడిక్కడకు వచ్చిన నిక్సన్ ఇక్కడ ఒక సభలో ప్రసంగించారు. ఆయన రేపు చైనీస్ నాయకులతో చర్చలు జరిపేందుకు పెకింగ్ వెడతారు.

రేపు నిక్సన్ పెకింగ్ వచ్చిన తర్వాత స్నాగల్ లాంఛనాలు పూర్తి అయిన అనంతరం రెండు గంటల సేపు ఉభయ నాయకులమధ్య మొదటి తడవ చర్చలు జరుగుతాయి. రాత్రి పెకింగ్‌లో నిక్సన్ గౌరవార్థం ప్రభుత్వం విందు ఏర్పాటు చేస్తుంది.

శ్రీ నిక్సన్ తాను చైనీస్ పార్టీ నాయకుడు మావోసేటుంగ్‌తోను, ప్రధాని చౌఎన్‌లైతోను జరపబోయే చర్చల సరళిని గురించి విలేకరులతో చర్చించారు.

తాము ఒకరి భావాల పట్ల మరొకరు సున్నితంగా అవగాహన లేని కొత్తవారి వలె సమావేశమవుతున్నామని, జపాన్ ప్రధాని ఇసాకుసాటో, బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్‌హీత్, ఫ్రెంచ్ అధ్యక్షుడు డిగాల్, జర్మన్ ఛాన్సలర్‌గా పని చేసిన కోవర్ట్ లాడెన్‌బర్గ్ వంటి ప్రపంచ నాయకులతో తాను జరిపిన చర్చల సందర్భంలో వున్న అవగాహన ఇప్పుడు తనకు, పెకింగ్ నాయకులకు మధ్య లేదని ఆయన అన్నారు.

కమ్యూనికేషన్లు లేని కారణంగా వారికి మేము మాకు వారు అవగాహన లేకుండా

వున్నారు. చైనీస్ నాయకులను గురించి ప్రస్తావిస్తూ శ్రీ నిక్సన్ అన్నారు.

ఆచరణాత్మకమైన సమస్యలను గురించి చర్చించేందుకు తాము ఉమ్మడి ప్రాతిపదికను కనుగొనగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సమస్యల రాత్మిక ప్రాతిపదిక, విభేదాలు, సారూప్యాలను గురించి ఉభయ పక్షాలు చర్చించడం ప్రయోజనకరం కాగలదని, ఆయన అన్నారు.

ఆధ్యక్షుడు మావోకు, ప్రధాని చౌఎన్‌లైకు ప్రభుత్వ సిద్ధాంత విషయంలో ఎంతో అనుభవంకలదని, వారురోజులోకు మారేనాయకులు వంటి వారు కాదని, చైనీయులు దీర్ఘకాలిక దృక్పథంతో కూడిన ప్రజలని ఆయన అన్నారు.

ప్రపంచంలోని దీర్ఘకాలిక, ద్వైపాక్షిక సమస్యల పట్ల తా దృక్పథం వ్యూహాలనిర్మాణ మైనది కాదు. మా విధానం కూడా బాగా అభివృద్ధి చెందిన, మంచి అవగాహనతో కూడిన సిద్ధాంత బద్ధమైన, మా అంతర్జాతీయ సంబంధాలకు ప్రాతిపదికగా వుండే విధంగా రూపొందిస్తూ అమెరికన్ నాయకులు దీర్ఘకాలిక దృక్పథం అవలంబించాలని నేను వాంఛిస్తున్నాను అని నిక్సన్ అన్నారు.

ఇటువంటి అంశాలపై ఎంతవరకు సమయం కేటాయించవచ్చున్న విషయం చైనీస్ నాయకులు నిర్ణయిస్తారని ఆయన అన్నారు.

మా నిబేధాలను గురించి చర్చించేందుకు ఉమ్మడి ప్రాతిపదికను రూపొందించడానికి తోడ్పడే విధంగా చర్చలు జరగగలవన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇది ప్రకటించడానికి తగదని కాక పోవచ్చునని, బహిరంగంగా ప్రకటింపబడక పోవచ్చునని కూడా ఆయన అన్నారు.

ఇక్కడ తమను అభినందించడానికి వచ్చిన వేలాది మంది ప్రజలను చూసి నిక్సన్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ నిక్సన్ తమ విదేశాంగమంత్రి విలియం రోజర్స్‌ను, విదేశాంగ విధానం సంబంధాలు డాక్టర్ హెన్రీ కిసింగర్‌ను పరిచయం చేసిన తర్వాత తాను రెండుసార్ల సంవత్సరాల క్రితం

(గత 3 వ పేజీలో)

'బుధ' గ్రహానికి ఉపగ్రహం

ఫిబ్రవరి 27న రిశా ప్రయోగం

కేప్‌కెనెడీ ఫ్లారిడా, ఫిబ్రవరి 20 : అమెరికా ఫిబ్రవరి 27వ తేదీనాడు బుధ గ్రహానికి ఉపగ్రహం కాగల రోజెస్ పరికరాన్ని ప్రయోగిస్తుంది. అని నాసా అధికారులు నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ బుధ ఉపగ్రహం పేరు పోయిన్ సీ—10. దీని బరువు భూమిమీద 250 కిలోలు. ఇది బుధ గ్రహాన్ని చేరుకోటానికి రెండు సంవత్సరాలు పడుతుంది. 800000 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తుంది. బుధగ్రహ గురుత్వాకర్షణలో పడివచ్చే వీడాది ఈ ఉపగ్రహం ఆ గ్రహం చేరు గంటకి 79200 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేస్తుంది.

10 ఛాయాచిత్రాలనుతీసి భూమిపైకి ప్రసారం చేస్తుంది.

పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు

ప్రభుత్వం శాసనం తేలని తలపెట్టినట్లు ఆర్థికమంత్రి చవాన్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 20

కొంగరి పరిమితికి మించివున్న పట్టణ ఆస్తులను స్వాధీనం కొనడానికి ఒక శాసనం తీసుకురావాలని ప్రభుత్వం తలపెట్టిందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రకటించారు.

నిన్నరాత్రి బొంబాయిలో ఎన్నికల సభలో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, కొత్త ఆర్థిక విధానంలో భాగంగా చర్య తీసుకోవడానికి ప్రభుత్వం దృఢనిశ్చయం వున్నదని చెప్పారు. ఈ పట్టణ ఆస్తులపై ఎంతవరకు పరిమితి విధించేది ఆయన వెల్లడించలేదు.

ఈ శాసనంవల్ల పెద్ద పట్టణాలలో ఇండ్ల స్థలాల ధరలు తగ్గగలవని, నిమ్న తరగతి ప్రజలకు, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, పేద ఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడానికి తోడ్పడగలదని భావిస్తున్నట్లు ఆర్థికమంత్రి చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంస్కరణలకు రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలు అడ్డు వచ్చిన కారణంగా, మధ్యంతర ఎన్నికల అనంతరం రాజ్యాంగాన్ని ప్రభుత్వం సవరించిందాయ వర్గాలకు, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఆయన తన సమావేశంలో చెప్పారు.

ఆంధ్రపత్రిక
"పరీధావి" నామ సంవత్సర పంచాంగం
క్రొత్త సంవత్సరంలో ఉగాది పండుగకు ప్రతి ఇంటికీ పంచాంగము అవసరమవుతుంది. ఆ కాలంగా ఆంధ్రపత్రిక పంచాంగము ప్రఖ్యాతి చెందియున్నది.
మా "పరీధావి" నామ సంవత్సర పంచాంగము త్వరలో వెలువడనున్నది. మీ ప్రతిని మా న్యూస్ ఏజెంటు వద్ద వెంటనే రిజర్వు చేసుకోవ కోరుచున్నాము.
వెల: 0-75 పైసలు
పోస్టులో పంపుటకు రూ. 1—60
వివరములకు:—
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

దరిద్ర నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్నకృషి

శ్రీ వై. బి. చవాన్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : పది సంవత్సరాల కాలంలో గరీబీ హటావో అనగా దరిద్రాన్ని తొలగించండి అన్న లక్ష్యాన్ని నెరవేర్చగలమన్న విశ్వాసం తమకు వున్నది అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

ప్రభుత్వం దరిద్రం మీద యుద్ధం ప్రకటించి వున్నది. విపరీతంగా పెరుగుతుంది ఇది ఎన్నికల నాటకం కాదు అని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు. పేదరికానికి అనేక కారణాలను ఎట్టుకుని వాటిని తొలగించాలి. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చేటందుకు ఎన్నో ప్రాజెక్టులు తయారు చేయబడ్డాయి. వీటిని ఆత్మవిశ్వాసంతో చిత్తశుద్ధితో అమలు చేయవలసి వున్నది అని ఆయన అన్నారు.

శ్రీ వై. బి. చవాన్ అహమ్మదాబాద్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ విదేశీ మారకద్రవ్యం అక్రమ వ్యయాన్ని అక్రమ దిగుమతిని అరికట్టటంకు త్వరలోనే ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.

ఒక పరిశీలక సంఘం యీ విషయంపై ఒక నివేదిక తయారు చేసింది అని దీని ఆధారంగా బిల్లును రూపొందించటం జరుగుతుందని శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.



"ఇంత ... తులే తున్నట్లుందే..."

దేశంలో "ఇందిరా రాజ్యాంగం" అమలు

అసెంబ్లీ ఎన్నికలపై శ్రీ గోపాలన్ విమర్శ

పాట్నా, ఫిబ్రవరి 20 : అనేక రాష్ట్రాలలో అధికారం అసెంబ్లీ ఎన్నికలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తెచ్చిపెట్టడంలో ఉద్దేశ్యం, తనకు పూర్తిగా లొంగి ఉండే ప్రభుత్వాలను రాష్ట్రాలలో ఏర్పాటు చేయడమేనని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఇక్కడ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :—

ప్రతిపక్షాలను తుడిచి పెట్టాలని శ్రీమతి ఇందిరాగాంధి కోరుతున్నారు. అంటే ప్రతిపక్షం అనేది కాంగ్రెసులో నుంచి రావాలని కూడా ఆమె వాంఛిస్తున్నారు. భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం అయిదేళ్ల తర్వాత అసెంబ్లీలకు ఎన్నికలు జరగాలి. కాని ఈనాడు దేశంలో అమలు జరిగేది ఇండియా రాజ్యాంగం కాదు ఇందిరా రాజ్యాంగం. ఈ కొత్త రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎన్నికలు ఎంత ఖర్చు అయిన సరే, ఎప్పుడయినా జరుగవచ్చు

శ్రీ మధులిమయే విమర్శ

సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమయే బీహారులోని అనుయాయులతో జరిపిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ గరీబీ హటావో అనే నినాదం కాంగ్రెసు పార్టీ ఇచ్చిన, అంత కాలంగా ఆ పార్టీ ప్రభుత్వం ఆర్థికాన్ని పెద్ద వ్యాపార సంస్థలు విశేషంగా లాభాలు ఆర్జిస్తూ దేశంలో పేదరికాన్ని పెంచుతున్నవన్నారు. అందువల్ల దేశంలో పేదరికాన్ని తొలగించడానికి కృషి చేసే అవకాశాన్ని బీహారులో కనిపించిన ఒక దఫా అయిన తమ పార్టీకి ఇవ్వాలని ఈ ఎన్నికలలో తాము కోరుతున్నామన్నారు.

తూర్పు జర్మనీ ట్రాక్టర్‌ల ధర రైతులకు తిరిగి చెల్లింపు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 20 : 1971 ఫిబ్రవరి 21 వరకు పూర్తు చేయబడిన ట్రాక్టర్‌లన్నింటికీ, తిరిగి తీసుకొనుటకు, 8 శాతం డిస్కౌంటు ఇవ్వడానికి నిర్ణయించినట్లు, వాటి ధరలను తిరిగి చెల్లించేయుటకు, జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ తూర్పు జర్మనీ అంగీకరించింది.

కొనబడిన క్రితం, తూర్పుజర్మనీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక సంస్థకు కొనిన ట్రాక్టర్‌లు సక్రమంగా చేసివున్నది. వాటిలో 169 ట్రాక్టర్‌లను రాష్ట్రంలో రైతులకు, సైన్యం సరఫరాలుంచింది.

ఇంతలో యీ ట్రాక్టర్‌లు పనిచేయకపోవడం గురించి, పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలోను కూడా విమర్శలు చేయటం జరిగింది.

ఈ ట్రాక్టర్‌లకు దేశంలో విస్తృత ప్రచారం ఇవ్వడం అయిన ప్రభుత్వ వాణిజ్య సంస్థ, తూర్పుజర్మనీకి యీ విషయాన్ని విస్తృతీకరించగా, ట్రాక్టర్‌లు సరిగా పని చేయనివి వాటిని రైతుల నుంచి తిరిగి తీసుకొనుటకు తూర్పు జర్మనీ అంగీకరించింది.

ఈ ట్రాక్టర్‌లను తిరిగి యిచ్చివేయుటకు సంబంధించి, తూర్పుజర్మనీ ఒక పద్ధతిని, వ్యవస్థను నిర్దేశించినదని వ్యవసాయం పారిశ్రామిక సంస్థ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ యీ షరతులన్నిటినీ పాటించింది. ట్రాక్టరు తిరిగి యిచ్చినందుకు 8 శాతం డిస్కౌంటు మొత్తం, పెడబడగానే పోవటంగానీ జరిగిన పరికరాలు, తదితర విడిభాగాల ధరలను మినహాయించి, రైతుకు ధరలు చెల్లించబడుతుంది.

ఈ ఒప్పందం క్రింద, 36 మంది రైతులు ట్రాక్టర్‌లను తిరిగి యిచ్చివేయవలసి వచ్చింది. అయితే 31 మంది రైతులు మాత్రమే ట్రాక్టర్‌లను తిరిగి యిచ్చారు. వారిలో హంగ్రీలు చెకోస్లవాకియా, సోవియెట్ యూనియన్, రుమేనియా దేశాలు సప్లయి చేసే ట్రాక్టర్ కంటే తూర్పు జర్మనీ ట్రాక్టర్‌లు ఖరీదు తక్కువ అని భావించటం చేత వాటిని తిరిగి తామే తీసుకొన్నారు.

ఈ ట్రాక్టర్‌లను, మంచిపట్టీల్లో పనులకు, రవాణాకు, డ్రిల్లింగ్ పనులకు మొదలగునవి చేయటానికి కూడా ఉపయోగించవచ్చును.

వ్యవసాయ పరిశ్రామిక సంస్థకు మొదట పర్యాలోచనగా, 19 ట్రాక్టర్‌లకు సంబంధించి తిరిగి చెల్లించే మొత్తాలు అందటం, అమ్మకాన్ని అయినా రైతులకు నెట్టివేసి వేయటం జరిగింది.

రాజకీయాల్లో మతాన్ని ప్రవేశపెట్టడం ప్రమాదకరం: ప్రధాని హెచ్చరిక

సాంఘికాభివృద్ధికి ఆధోరణి సహాయపడదని స్పష్టీకరణ: ప్రజాసేవ చేయలేని ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని శ్రీమతి గాంధి వివరణ

పానాటి, ఫిబ్రవరి 20:

ఎన్నికల సమయంలో రాజకీయాలలోకి మత విషయాలను ప్రవేశపెట్టడం మంచిదికాదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాజకీయపక్షాలకు హెచ్చరించారు. ఎన్నికలలో మత ప్రసక్తి వున్నట్లు రుజువయితే అలాంటి ఎన్నికలను కొట్టివేసే ప్రమాదం వున్నదని ఆమె చెప్పారు.

ఇక్కడకు 36 కిలోమీటర్ల దూరంలో వున్న హొన్నావర్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ మన రాజకీయాలలో మితిమీరినట్లయితే దాని ప్రధానోద్దేశం దెబ్బతినగలదని, కాగా ఏ వర్గం ప్రజల ప్రయోజనాలనయితే ఒక పార్టీ పరిరక్షించదలచుకున్నదో ఆ ప్రజలకు దీనివల్ల అంతే లాభం సమకూరదని అన్నారు.

[illegible] స్వతంత్ర పార్టీ నాయకులు [illegible] పార్టీ కాంగ్రెస్ [illegible] అధికార ఆశ్యర్థులపై పోటీగా అభ్యర్థులను నిలబెట్టినందువల్ల, ఈ రకమయిన పద్ధతులు అర్థంలేనివి అని అన్నారు. "మా పార్టీని వా పార్టీ కార్యకర్తలను ఒక ప్రక్క వారు వ్యతిరేకిస్తూ, మరోప్రక్క వా నాయకత్వాన్ని బలపరుస్తానడం అర్థంలేని విషయం. నేను ప్రధానమంత్రిని కాబట్టి నాకు కావాలసిన్నా మమ్ము పదవినుంచి తప్పించలేరు కాబట్టి భయపడు వారు నన్ను బలపరచడం మానండి" అని ఆమె చెప్పారు. [illegible] లేకుండా [illegible] పార్టి కాంగ్రెస్ [illegible] పేరుతో [illegible] లేకుండా మాత్రమే ప్రస్తావించారు.

ఆ తర్వాత శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడి దటోలిప్ విమానాశ్రయంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ గోవాకు కేంద్రపాలిత ప్రాంతం ప్రతిపత్తి కొనసాగుతుందని, పూర్తి రాష్ట్రప్రతిపత్తికోసం జరిగే ఎన్నికల ప్రచారం పట్ల ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. గోవాకు ప్రస్తుత ప్రతిపత్తి ఎంతకాలం వరకు కొనసాగుతుందో తాను చెప్పలేనన్నారు.

ఇక్కడకు 25 కిలోమీటర్ల దూరంలో వున్న హిత్నాల్‌లో జరిగిన సభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ ప్రజలకు సేవ చేయలేని ప్రభుత్వానికి అధికారంలో వుండే హక్కు లేదన్నారు.

గతంలో తాను కొన్ని సార్లు పాలనలో చేశాను, కాని వాటిని నిలబెట్టలేక పోయానని, అయినా కాంగ్రెస్ విధానాలను

పాక్‌కు అమెరికా సైనిక సహాయం ప్రతిపాదన

భారత్—అమెరికాల మధ్య సంబంధాలకు చెరుపు తేగలదని ఢిల్లీ వర్గాల భావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:

పాకిస్తాన్‌కు అమెరికా ప్రభుత్వం సైనికసహాయం పునరుద్ధరించ వచ్చునన్న వార్త ఇక్కడ ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

ఒకవైపు అధ్యక్షుడు నిక్సన్ భారత్‌తో సంబంధాలను మెరుగుపరచుకొనడానికి చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నట్లు చెబుతూ, మరొక ప్రక్క భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయాలని తలపెట్టడం ఒక కుతంత్రముగా ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం చేస్తే భారత్ ఆ చర్యను తీవ్రవత్తిడిగా పరిగణించగలదని వారు అభిప్రాయపడుతున్నారు. అమెరికా కనుక అటువంటి చర్య తీసుకుంటే భారత—అమెరికాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బ తినగలదని వారు భావిస్తున్నారు.

భారత్ యొక్క అభిప్రాయాలను ఇటీవలే నిక్సన్ ప్రభుత్వానికి తెలియజేసింది.

పాక్‌కు సహాయంపై వాషింగ్టన్ అధికార్ల వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 20 : పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయాన్ని, గ్రీస్‌కు సైనిక సహాయాన్ని అధ్యక్షుడు నిక్సన్ పునరుద్ధరిస్తున్నట్టు అమెరికన్ అధికార్లు ధృవీకరించారు. కాని పాకిస్తాన్ సైనిక సప్లయిలపై నిర్ణయం వాయిదా పడినట్టు తెలిపారు.

పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం పునరుద్ధరణలో మొదటి చర్యగా 150 లక్షల డాలర్ల మేరకు ఆహార ధాన్యాలు సప్లయిచేసే ఒప్పందం కుదుర్చుకొనడం జరుగుతుందని వారన్నారు. గత డిసెంబర్‌లో జరిగిన భారత్—పాకిస్తాన్ యుద్ధకాలంలో భారత కోస్తాలో పాకిస్తాన్ కోల్పోయిన జలాంతర్గామి డీయాబ్లో స్థానంలో మరొక జలాంతర్గామిని ఇచ్చే విషయం అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తోందన్న విషయాన్ని వారు ఖండించారు.

—:o:—

భారత పోర్చుగీస్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : భారత్, ఆఫ్గనిస్తాన్ దేశాల అధికారులు లుంబుబేశాల మధ్య కొత్త వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన వివరాలపై చర్చలు జరిపారు. ఈ ఒప్పందంపై సంతకాలు ఇవాళ జరుగుతాయని అనుకుంటున్నారు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ సంపూర్ణ సహకారం

ముఖ్యమంత్రి పి. వి. ప్రకటన: పారిశ్రామికులు అనువైన వాతావరణం కలుగజేయాలని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 20: రాష్ట్రంలో లఘు పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహాయం, సహకారాలను అందజేయగలదని, అలాగే లఘు పారిశ్రామికులు పారిశ్రామికాభివృద్ధికి అనువైన వాతావరణం కలుగచేయాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవాళ సాయంత్రం ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ లఘు పారిశ్రామికుల సంఘం, లఘుపారిశ్రామికోత్పత్తుల ప్రదర్శన సమావేశానికి ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ, పారిశ్రామికాభివృద్ధికి అనువైన వాతావరణం సృష్టించడానికి తగు ప్రణాళికలు చేయవలసిందిగా సూచించారు.

పారిశ్రామికవేత్తలు ఆర్థిక సంస్థలనుండి పొందుతున్న పరపతి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆ నిధులను ఇతర కార్యాలకు వినియోగిస్తున్నట్టు ఆరోపణలున్నాయని శ్రీ నరసింహారావు చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన లఘుపరిశ్రమల సహకార సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. విశ్వనాథరెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, పరిశ్రమల ప్రయోజనం యావత్తు సమాజానికి అందుతుందనే భావన కలుగజేయడానికి వీలుగా లఘు పారిశ్రామికవేత్తలు తమ సదస్సులను రూపొందించాలని హితవుచెప్పారు.

కైనెవ్వుల సద్వినియోగం, అక్రమ పన్ను రాయితీలు, స్థలపరికరణకు తోడ్పాటు చేయడం ప్రభుత్వానికి కష్టతర సమస్యగా కాదని శ్రీ నరసింహారావు స్పష్టం చేశారు. లఘు పరిశ్రమలు పట్టణాలకే పరిమితం కావలసివస్తుంది, గ్రామీణ ప్రాంతాలకు అవి ప్రాకకపోయిందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. లఘు పరిశ్రమల విస్తరణకు ఇంత వరకు గ్రామీణప్రాంతాల్లో ఉన్న వర్తకులు, పెట్టుబడులు, అధికతర చొరవతత్వం కలవారు పాలుపంచుకోవడం ప్రధానమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

సభాధ్యక్షుడు శ్రీ విశ్వనాథరెడ్డి ప్రసంగిస్తూ, లఘుపరిశ్రమల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ గణనీయమైన కృషి చేసిందని ప్రశంసించారు. ప్రస్తుతానికి 25 వేల పరిశ్రమలు ఏర్పడ్డాయని అయిన అన్నారు. విస్తృతంగా లఘు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ఆయన సూచించారు. లఘు పరిశ్రమల స్థానంలో ప్రత్యామ్నాయ పరికరాలు తీసుకోవాలని, పరపతి పొందడానికి ప్రభుత్వం పోటీ ఇవ్వాలని శ్రీ విశ్వనాథరెడ్డి కోరారు.

ఉక్కుకి టూలు పొందడంలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొనవలసి వస్తున్నదని ఆయన చెప్పారు. ముడిపదార్థాలు, లైసెన్సులు త్వరితంగా పొందడానికి ప్రాంతీయ స్థాయిలో జాయింట్ జి. డి. కార్యాలయం నియమించాలని శ్రీ విశ్వనాథరెడ్డి కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక సహకార సంస్థ అభివృద్ధి అప్పుడే సంపూర్ణమైందని శ్రీ పి. వి. నరసింహారావు చెబుతూ, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే లఘుపరిశ్రమల విస్తరణలో ఆటంకాలు, ఇబ్బందులు తొలగించాలని కోరారు.

సమీపకాలిక ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధికి గాను కేంద్ర ప్రభుత్వం మరో రాష్ట్రంలో 14 బిల్లులను సమర్పించనున్నట్లు ప్రకటించినట్లు ఆయన అన్నారు.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు లఘు పరిశ్రమల అభివృద్ధికి రూపొందిస్తున్న సమకాలీన విధానాలు అమలు కావడానికి చొరవ తీసుకోవాలని శ్రీ మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

—:o:—

కాశ్మీర్‌లో విద్రోహ శక్తులకు విదేశీ సహాయం లభ్యం

జమ్మూ, ఫిబ్రవరి 20 : కాశ్మీర్‌లో జరుగుతున్న కొన్ని "పేల్చుడు" ముఠాలకు విదేశీ ధన సహాయం రహస్యంగా లభిస్తున్నది అని కేంద్ర దేశీయ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ నిక్సన్ పేర్కొన్నారు. జమ్మూ మూడు రోజుల పర్యటనానంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ గోవిందనారాయణ్ పై విషయం చెప్పారు. జమాత్-ఎ-ఇస్లామీ, ముస్లిం గురువు దేవబందీ పాకిస్తాన్ కక్షకలాపాలకు పురుకుంటున్నట్లు, ఫిర్యాదులున్నాయి అని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ విషయంలో కొంత ఆలోచన జరుగుతున్నది. ని కూడా ఆయన అన్నారు. కాశ్మీర్‌లో ప్రస్తుతం జనీయ పరిస్థితి మామూలుగానే వున్నది. శాంతి భద్రతలకు భంగకరమైన సంఘటనలేమీ లేవు. పాకిస్తాన్ ఫ్రంట్‌పై విచ్ఛేదం విధించటానికి ఎన్నికలకు ఏ మాత్రం సంబంధం లేదు అని శ్రీ నారాయణ్ అన్నారు. ఇది యిలా వుండగా షేక్ అబ్దుల్లా కాశ్మీర్ సమస్యపై పంచ్రతింపులను సిద్ధమేనంటూ యమో ప్రతిపాదన తమకు లభించినంతవరకు పంపలేదు అని ఆయన ఒక ప్రశ్నకి సమాధానం యిచ్చారు. తాము కాశ్మీర్‌లో వున్న మూడు రోజులలోను కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ మీర్ ఖాసిం కలుసుకున్నామని శ్రీ గోవిందనారాయణ్ చెప్పారు.

గుజరాత్‌లో మరో 29 మంది కాంగ్రెసు వాదుల 'సస్పెన్షన్'

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 20 : గుజరాత్‌లో మరో 29 మంది అధికార కాంగ్రెస్ వాదులను పార్టీనుంచి బహిష్కరించారు. వీరిలో కొంతమంది అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా వాలంటేషన్‌లు వేసినవారు, కొంతమంది అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నవారున్నారు. ఈ విధం సస్పెండు అయిన తరువాత టుడాలు సంఖ్య యిప్పటికి 63 కి పెరిగింది. పార్టీ నుంచి వారిని ఎందుకు బహిష్కరించారో తెలుపమంటూ వారికి నోటీసులు జారీ చేశారు.



నిక్సన్ చైనాయాత్ర అంతగా ఫలితాన్నివ్వదు

ప్రధాని వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 20 : అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చైనా యాత్రవల్ల అంతగా ఫలితం వుంటుందని తాము భావించడం లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విన్న విక్కడ విస్పారు.

అధ్యక్షుడు నిక్సన్ చైనా పర్యటనవల్ల ఫలితం ఎలా ఉంటుందని మీరు భావిస్తున్నారని అడగ్గా, అంతగా ఫలితం వుండదని, అందరూ రెబుతున్నది అదేనని శ్రీమతిగాంధి అన్నారు.

ప్రధానమంత్రికి ప్రశంస

అందించిన సాధువు

మంగళూరు, ఫిబ్రవరి 20: మంగళూరు మంత్రి ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, బాబూ విదూనా శ్రయానికి కారులో నిలుతూ వుండగా ప్రధాని కాలు వొంట, కాషాయ వస్త్రాలు, రుద్రాక్ష ధరించిన ఒక స్వామిజీ కొంతసేపు పరుగెత్తారు.

ఇది ప్రధాని గమనించి, కారును ఆపేశారు.

ప్రధానికి స్వామిజీ ప్రసాదం ఇచ్చి, పై ఇందిరాగాంధి అని నిజాలు చెప్పి, మేము తరిగిపోయారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.2/72 (కుటరింగ్)

ఇంగోలు వద్ద డిపిట్మెంటు ద్వారా నిర్వహించబడు ఫలితాలకొరకు 1.5.72 నుండి లేక ఎడ్మినిస్ట్రేషన్ నిర్మించు మరి టుంక తేదీనుండి మూడు సంవత్సరముల కాలము శుభ్రపరచు గుడి సీలుచేసిన టెండర్లను డివిజనల్ సూపరింటెండెంట్, కమర్షియల్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు కోరుచున్నారు.

టెండరు ఫారం ఖరీదు రు. 5—00 (ఐదు రూపాయలు), (టెండరు ఫారములు మరియొకరికి చెల్లవు. ఈ డబ్బు తిరిగియివ్వబడదు.) టెండరు ఫారములు ఖరీదును డివిజనల్ ఫైనాన్షియల్ (పే), వి. వి. రైల్వే, విజయవాడ వారికి చెల్లించి, రసీదును, దరఖాస్తును జతపర్చి డివిజనల్ సూపరింటెండెంటు, కమర్షియల్, విజయవాడ వారికి దాఖలుపర్చి నిర్ణీత తారీఖు 10.3.72 లోగా తమ గరంత బద్యలపై టెండరు ఫారములు తీసుకొనవలెను.

దరావతు రు. 300లను డివిజనల్ ఫైనాన్షియల్ (పే), విజయవాడ వారికి చెల్లించుటకు ఆధారు లేదు 15—3—72 సా: 3 గం. సీలువేసిన టెండర్లు 20.3.72 సా: 3 గంటల సరకు స్వీకరించబడును. టెండర్లు 20—3—72 సా:4 గంటలకు డివిజనల్ సూపరింటెండెంటు కమర్షియల్, విజయవాడ వారి కార్యాలయంలో పాటదైన టెండర్ల సమక్షమున తెరవెడరు.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ, తేది: 19.2.72.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్

(ఆంధ్రప్రదేశ్) హైదరాబాద్

ప్రకటన

వెనుకబడిన వర్గముల జి. ఓ. సు 28—1—1972 తేదీన సుప్రీంకోర్టు న్యాయధీశులు సమర్పించిన తరిమిల ఎంట్రెన్స్ పరీక్షలకు తెలంగాణాలో (అక్టోబరు 1971) లోనూ, ఆంధ్రలో (డిసెంబరు 71) లోనూ హాజరయిన అభ్యర్థులలో, వెనుకబడ్డ వర్గములకు చెందినట్లుగా తాము ఏ వెనుకబడ్డ వర్గములకు చెందినది తెలియపర్చు సర్టిఫికేటు నొక దానిని దాఖలు చేయాలని కోరబడుచున్నారు.

అనుగుణమైన ఈ సర్టిఫికేట్లు సదరు అభ్యర్థులకు హాల్ టిక్కెట్టుగా జారీ చేసిన వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు 3 మార్చి 1972 తేదీలోగా అందుబాటు పంపవలెను.

సర్టిఫికేట్లు ఈ క్రింద తెలియపర్చిన నమూనాలో సంఘిక సంక్షేమ శాఖలోని గజెటెడ్ ఆఫీసర్లనుండి లేక తహసిల్దారు హోదాకు తక్కువగాని లేదా అధికార్ల నుండిగాని పొందవలెను. ఇతర ఫారములైన సర్టిఫికేట్లు అంగీకరించబడవు.

Proforma of the Certificate of Social Status (Backward Class)

Certified that Sri...s/o...Aged.. A Candidate for Admission into the Integrated M.B.B.S. Course in Telengana/Andhra Area, Medical Colleges and Who has appeared in the Entrance Test, Having Roll No.... Belongs to....Classified as a Backward Community in G.o. Ms. No. 1793/Education dated 23rd Septmber, 1970.

date : Signature.....
Designation.....
(Offical seal)

రాజస్థాన్‌లో అవసరమైతే ఎన్నికలు వాయిదా

ఎన్.జి.ఓ.ల సమ్మె దృష్ట్యా మంత్రివర్గ నిర్ణయం: ఉద్యోగుల ప్రధాన కోర్కెలు తిరస్కృతి

జైపూర్, ఫిబ్రవరి 19: రాజస్థాన్ ప్రభుత్వ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమ్మెవల్ల నెలకొన్న పరిస్థితి నిజంగా, అసాధారణ పరిస్థితి కాబట్టి, రాష్ట్ర శాసనసభ ఎన్నికలు వాయిదావేయాలని సిఫార్సు చేయాలని రాజస్థాన్ మంత్రివర్గం నిన్నర్రాత్రి నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి శ్రీబర్కతుల్లాఖాన్ పత్రికలవారితో మాట్లాడుతూ, పరిస్థితిని వారం రోజుల పాటు పరిశీలించగలమన్నారు. ఈలోగా, రిక్రూట్‌మెంట్లకు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయగలిగితే, మార్చి 6, 9, 11 తేదీలలో జరిగే ఎన్నికలు యథాతథంగా జరుగగలవని ఆయన ఇస్తారు.

ఉద్యోగుల జాయింట్ కౌన్సిల్ నాయకులతో మంత్రులు జరపడానికి ప్రభుత్వం అంగీకరించింది కాని ఉద్యోగులు కోరుతున్న హెచ్చు జీతాలు, ఇతర సౌకర్యాన్ని, ఇంటి అద్దెను ఇవ్వడానికి నిరాకరించింది. ఈ కోర్కెలను ఆమోదిస్తే, రాజస్థాన్‌పై అధిక భారం పడగలదని ప్రభుత్వం భావించింది. ఈ మొత్తాన్ని ప్రజలపై అదనపు పన్నులను విధించడం ద్వారా మాత్రమే సేకరించవలసి ఉన్నదని, కాని ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదని చీఫ్ మినిస్టర్ అన్నారు. ఆర్థికపరిపాలనా సంబంధమైన కోర్కెలను గురించి సంప్రదించడానికి ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేసింది.

అర్థాన్ చేసిన ఉద్యోగుల వాయికులను దోలీపూర్ జైలులో పెట్టారు. వీరిలో అఖిలభారత రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. సుజుల్ సంప్రదింపులు జరుపుతున్నారు.

సంప్రదింపులకు ప్రతిపాదిక నిర్వహిత ఉద్యోగుల నాలుగుకులను తాము నేడు కలిసికొనగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

అయితే ఈ విషయంలో ఇప్పుడు తాము ఆశాజనకంగా ఉండడంగాని, లేకపోవడం గాని లేదని, ఇంకా కాస్త అంతా ఉన్నదని అన్నారు.

ఉద్యోగుల కోర్కెలను ఆమోదించడం కష్టమని మంత్రివర్గం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. కేంద్ర ఉద్యోగులతో సమానంగా తాత్కాలిక సహాయం ఇంటి అద్దె ఇవ్వాలన్న ఉద్యోగుల కోర్కెను ఆమోదిస్తే రాష్ట్రప్రభుత్వం భర్తు పే తీసినట్లు రు. 7.5 కోట్లు పెరుగగలవని కేంద్ర ఆర్థికశాఖలో పేర్కొన్నారు. అది గాక, బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం మరో రు. 3.25 కోట్లు కూడా సంపాదించాల్సి ఉంది. ఇంత మొత్తాన్ని అదనపు పన్నుల ద్వారా మాత్రమే సేకరించాల్సివస్తుంది, కాని అందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని పేర్కొన్నారు.

దీనికి తోడు అధిక నోవర్ (ద్రవ్యోల్బణ దృష్ట్యాను, ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం, రిజర్వు బ్యాంకు విధించిన నిర్బంధాల దృష్ట్యాను, హెచ్చు ఆర్థిక భారంతో కూడిన ఉద్యోగుల కోర్కెలను ఆమోదించడం కష్టమని మంత్రివర్గం భావించింది.

నేతన సంస్కరణ నిర్వర్తించాల్సిన కోర్కెను కూడా మంత్రివర్గం నిరాకరించింది. క్రిందటి వేతన నిర్వాయక సంఘం సిఫార్సు లను 1968 సెప్టెంబరు 1 నుంచి మాత్రమే అమలు చేసినందువల్ల ఇప్పుడు మరో వేతన సంస్కరణ చేయవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

సంధ్యాల మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1972—73 సంవత్సరమునకు ఈ దిగువ కనుపరచిన వానిని సక్రమాయి చేయుటకు సీలువేసిన టెండర్లు 10—3—72 తేదీ సాయంత్రము 4 గంటల వరకు మునిసిపల్ కమీషనరు వారికి గాని వారి వల్ల అధికారము పొందబడినవారికి గాని సీలుకొనబడును. అట్లు వచ్చిన టెండర్లు అదే రోజు సాయంత్రము 4—30గంటలకు అప్పటికి హాజరులో ఉన్న టెండరుదారుల ఎదుట తెరవబడును. కావలసిన వివరములు ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును. టెండరు నోట్సులు ఒక్కటికి ఒక్క రూపాయి చొప్పున మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి 8—3—72న తేదీలోగా పొందవచ్చును. ఈ నోటీసులకుగాను స్టాంపులు వసూలు చేయబడవు.

గమనిక: టెండరు డిపాజిట్లు బ్యాంకు డ్రాఫ్టు ద్వారా గాని లేక మునిసిపల్ ట్రెజరీలో గాని చెల్లించవచ్చును.

క్ర.సం	వివరము	టెండరుడిపాజిట్లు
1.	పాడి పన్నులు	రు. 50
2.	టెంకాయ చీపుర్లు, తోటి గంపలు మరియు స్వీపరు గంపలు (వెదురు గంపలు)	రు. 50
3.	బండ్లు లాగుటకువెడ్డులు	రు. 50
4.	ఇనుప బిందెలు, బకెట్లు	రు. 50
5.	కొబ్బరిపనాకు	రు.250
6.	శ్మశానపు సబ్బులు	రు. 50
7.	పిడకలు	రు. 50
8.	లీజింగ్ పాడరు— 35% క్లోజర్ ఉండవలెను	రు. 30

(సం.) ఎస్. మంగాచార్యులు,
కమీషనరు.

కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మంగళగిరి సభలో ఉపన్యసించినప్పుడు తీసిన ఈ చిత్రంలో అయనకు పైన ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్, స్థానిక అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. వాగేశ్వరరావు గార్లను చూడవచ్చు

శ్రీ నాయుడుకు శస్త్ర చికిత్స

బొంగాయి, ఫిబ్రవరి 20: శ్రీ వి. వి. నాయుడు చేతికి వైద్యులు చిన్న శస్త్ర చికిత్స చేశారు. ఇప్పుడు ఈయన పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని వైద్యులు చెప్పారు.

బొంబాయినుంచి ప్రత్యేక విమానంలో ప్రముఖ శస్త్ర వైద్యుడు డాక్టర్ కె. టి. దొలాకియా, మరి ఇద్దరు వైద్య నిపుణులు నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు. వీరు ముఖ్యమంత్రికి శస్త్ర చికిత్స చేశారు. హెలికాప్టర్ ప్రమాదానికి కారణాలు వెంటనే తెలియరాలేదు.

శ్రీ నాయుడుకు వారం రోజులపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సలహా ఇచ్చారు.

---:o:---

పార్టీ విధానాలే వోటరుకు ముఖ్యం

ఇందిరాగాంధి సూచన

బెంగుళూరు, ఫిబ్రవరి 20 : వోటరు అభ్యర్థి పరిగణనలోకి తీసుకోవాలా లేక పార్టీ విధానాలను, కార్యక్రమాలను పరిగణలోకి తీసుకోవాలా?

ఈ సమస్య వోటరుకు ఎదురైనప్పుడు వోటరుకు పార్టీ విధానాలు, కార్యక్రమాలే ముఖ్యమని అందరూ ఈ ఫిబ్రవరిలో వోటర్లు పార్టీ విధానాలనే దృష్టిలో పెట్టుకోవాలని శ్రీమతి ఇందిరాగాంధి కోరారు.

రాష్ట్ర సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరేంద్ర పాటిల్ ఒక ప్రకటనలో కొత్త కాంగ్రెసు అభ్యర్థులకంటే తమ అభ్యర్థులే అన్ని విధాలా అర్హులని చెప్పారు. దీనిపై శ్రీమతి గాంధి వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

"చలన చిత్ర విజయానికి మంచి కథ అతిముఖ్యమైనది"

రాజమండ్రిలో "తాసీల్దారుగారి అమ్మాయి" శతదినోత్సవంలో నటుడు శ్రీ అక్కినేని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, ఫిబ్రవరి 20 : విడుదల అయ్యే తెలుగు చలనచిత్రాల సంఖ్య 70, 80 దాకా పెరిగినా ఏ రెండు చిత్రాలో తప్ప విజయవంతం కావటం లేదు. కొత్తదనం గల కథలు లేవు. కల్పనా శక్తి తగ్గిపోయింది. చిత్తశుద్ధి తగ్గిపోయింది. చలన చిత్రానికి కథ "ఆత్మవల్లి" లాంటిది. అది బాగుంటే అన్ని హంగులూ అమరుతాయి. అని నిన్న ఉదయం ఇక్కడ జరిగిన సత్య చిత్రావారి తాసీల్దారుగారి అమ్మాయి చలన చిత్ర శతదినోత్సవాలకు అధ్యక్షత వహించిన సుప్రసిద్ధ నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పేర్కొన్నారు.

లక్ష్మీ కంబైన్స్ సోల్ డిస్ట్రిబ్యూటర్‌లుగా గల ఈ చిత్రాన్ని లక్ష్మీపిక్చర్స్‌వారు పెద్దగా చేశారు. మొత్తం ఆరు థియేటర్‌లలో నూరు రోజులాడిన ఈ చిత్రోత్సవం స్థానిక గురుకులం ఆవరణలో వేలాది ప్రజల ఎదుట ఆరు బయట థియేటరులో జరిగింది. ఉత్సవంలో చిత్ర నిర్మాతలు వంపిణీదారులు, ఎగ్జిబిటర్‌లు, నటీనటి సాంకేతిక నిపుణులు అంతా పాల్గొన్నారు.

నిర్మాతలు శ్రీయుతులు సత్యనారాయణ మూర్తి, సత్యనారాయణలు తరపున వంపిణీదారులకు నటీనటులకు ఎగ్జిబిటర్‌లకు అందజేసిన షీల్డులను శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అందించారు. లక్ష్మీపిలిం మార్కెటింగ్ పార్టనర్ శ్రీ బి. శివరామకృష్ణయ్య లక్ష్మీపిక్చర్స్ అధినేత శ్రీ కె. జయదేవ్‌లు నిర్మాతలకు పెద్ద అభినందన పూలమాలలు వేశారు. వంపిణీదారుల తరపున లక్ష్మీపిలిం మూవీస్ శ్రీ ఎం. సీతారామయ్య స్వాగతం పలికి సన్మానపత్రాలు సమర్పించారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు తమ ప్రసంగం కొనసాగిస్తూ చలచిత్రానికి కథ అతి ముఖ్యమైంది కాని ఇటీవల సినిమా రంగంలో ఉత్సాహం తగ్గిపోయింది. కొలం రూపాయి ఆదాయ పైసలలో దాని విలువ ఎక్కువయిపోయింది. ఇటువంటి సమయాలలో చక్కని కథ గల తాసీల్దారుగారి అమ్మాయిని తీసిన నిర్మాతలు, దర్శకులు కె. వి. విశ్వనాథరావుగారలు అభినందనీయులు. ఈ చిత్రంలో ఉన్నత స్థాయికి వెళ్ళినటువంటి శ్రీ శోభన్‌బాబు అభినందిస్తూ ఆయనపై మమకారం బాధ్యత ఎక్కువైంది" అన్నారు. నేటికు ఒక స్థాయిలో అందుకున్న తరువాత అతను కథలు పాత్రలు ఎన్నిక చేసుకోవడం ఆ స్థాయిని నిలుపుకోవడం కష్టమైన పనులు. లేకపోతే విజయ పరంపరలను మించిన దెబ్బలు గట్టివి తగులుతాయి అని హెచ్చరించారు. ద్విపాత్రాభినయం చేసి శ్రీ శోభన్ బాబుకు చిత్ర విజయానికి దోహదించిన తదితర నటులను అభినందించారు.

శ్రీ శోభన్‌బాబు మాట్లాడుతూ తాను ఈ చిత్రం ఒక సవాలుగా, ఒక ఆశయంగా భావించి నటించానని ఇప్పుడాళ్ళుగా చేస్తున్న తమ కృషి ఫలించింది అని తనకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత, దర్శకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రం తనకు మూడు సంవత్సరాల పండుగలాంటిది అని ఒక మలుపు అని ఆనందం వ్యక్తం చేశారు.

దర్శకులు శ్రీ విశ్వనాథరావు మాట్లాడుతూ చిత్రానికి సంగీతం, సాహిత్యం, నటనా షణలు, ముఖ్యంగా అనేక హంగులు అమరి అయినా సాంకేతిక నిపుణులు సహకరించినప్పుడే అది విజయవంతం అవుతుంది అని తమ యూనిట్ అంతా ఎంతో సహకరించారని అన్నారు. తొలుత నిర్మాత శ్రీ సత్యనారాయణ నిర్మాణానికి తాము ఏ విధంగా పూనుకున్నదీ వివరించారు. చిత్రం గురించి వివరించిన శ్రీ వీరాజి వంపిణీదారుల కీలక పాత్రను ప్రశంసించారు. అనంతరం విశిష్ట తరపున శ్రీ అన్నిరం బుచ్చయ్య నిర్మాతలకు సన్మాన పత్రం సమర్పించారు.

స్థానిక వీరభద్రటాకీసు తరపున శ్రీ ఆదినారాయణ శ్రీ వెంకట్రావు విజయవాడ విజయాలాకీసు తరపున శ్రీ కె. వంకటేశ్వరరావు, గుంటూరు శ్రీలక్ష్మి, తరపున శ్రీ మహబూబ్‌ఖాన్, పైడాగో సభలలో తరపున శ్రీ భూపాల్ ప్రసాద్‌లు షీల్డులు అందజేశారు.

నటీనటులు కుమారి చంద్రకళ, శ్రీమతి జమున మాట్లాడుతూ తమకు ఈ చిత్రం లోని పాత్రలు పాత్రలు ఎంతగానో మార్చారన్నారు. పోస్టుమాస్టరు శ్రీ రాజారావు ఒక పాట పాడి వేలాది ప్రేక్షకులను రంజింపజేశారు. ఉత్సవంలో పాటలా రాసి కొండలరావు, పిట్టా రంగారావు, నిర్మల, రుక్మిణి, ఏ. వరలక్ష్మి, సంగీత దర్శకులు మహాదేవన్, సాహిత్యకర్త వెంకటరత్నం, రచయిత ఎస్. ఆర్. నంది మొదలయినవారు పాల్గొన్నారు. ఆరంభంలో శ్రీ మహేశ్వరరావు మైమరపించారు. ఉత్సవంలో పాటలా రాసి కొండలరావు, పిట్టా రంగారావు, నిర్మల, రుక్మిణి, ఏ. వరలక్ష్మి, సంగీత దర్శకులు మహాదేవన్, సాహిత్యకర్త వెంకటరత్నం, రచయిత ఎస్. ఆర్. నంది మొదలయినవారు పాల్గొన్నారు. ఆరంభంలో శ్రీ మహేశ్వరరావు మైమరపించారు.

పేద వర్గాలకు కాంగ్రెస్‌లో హెచ్చు ప్రాతినిధ్య ఫలితం

—శ్రీ ఇస్మాయిల్ విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 20: ఆంధ్ర ప్రదేశ్‌లో 150 సీట్లు పేదవర్గాల అభ్యర్థులకు ఇస్తామని, ఇలా చేయడం కాంగ్రెసు నాశనం చేయడ మన్న ప్రచారం జరుగుతున్నదని, ఆంధ్రప్రజలు దీనికి గట్టి సమాధానం నివ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నిన్నను ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

గుంటూరులో పార్లమెంటు సభ్యులు శ్రీ నేదురుమల్లి వాగేశ్వరరావు, మాచర్ల శ్రీ వెంకట్రావ్, ప్రస్తుతం పోటీపడుతున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చేబ్రోలు హనుమయ్య వారితో స్వీకరణ సభలో శ్రీ నేదురుమల్లి వాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ ఆంధ్రలో తాము 150 సీట్లకు పేద వర్గాల అభ్యర్థులను నిలబెట్టడంవల్ల కాంగ్రెసును నాశనం చేస్తున్నామని పెద్ద ప్రచారం జరుగుతోందని, ఇందుకు సమాధానంగా రాష్ట్రంలో 17 మందిని పోటీ లేకుండా ఎన్నుకొని ఆంధ్ర ప్రజలు ఆ దుష్ప్రచారానికి గట్టి సమాధానం ఇచ్చారని అన్నారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ పాషా తరపున సమర్పణ చేశారు.

శ్రీ వాగేశ్వరరావు కేంద్ర మంత్రి విజయవాడ—1, పెదకూరపాడు, నల్లపాడు, నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేశారు.

శ్రీ బి. వి. శివయ్య కేంద్ర మంత్రి పోగాకు సమస్యలను గురించి ఒక వివేచన రాంతంను సమర్పించారు.

మంగళగిరి

మంగళగిరిలో సీమాహాలులో జరిగిన బహిరంగ సభలో శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రసంగించారు.

శ్రీ గోలి హిరణ్యమయ్య శర్మ, శ్రీ అదివారాయణ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

ఇచ్చట జరిగిన సభకు శ్రీ ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు.

మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తులా బయంద వాగేశ్వరరావు స్వాగతం పలికారు.

శ్రీ అహ్మద్ తమ ప్రసంగంలో ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థుల పాత్రను గురించి వివరించి, వారు ఏ పార్టీకి చెందని వారని, తల్లిదండ్రులు లేని బిడ్డలు వంటి వారని అన్నారు. వారివల్ల దేశానికి ప్రయోజనం జరగదని, వారు కేవలం తమ ప్రయోజనాలను సాధించుకొనేటం కోసమే పోటీ చేస్తున్నారని అన్నారు.

శ్రీ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ, బలహీన వర్గానికి, వెనుకబడిన వర్గానికి చెందిన అభ్యర్థి శ్రీ తులాబయంద వాగేశ్వరరావును వోడించడానికి ఇక్కడ భాస్వాములు, పెట్టుబడిదార్లు పెద్ద ప్రయత్నం చేస్తున్నారని, గత 22 ఏళ్ళుగా అధికారం చెలాయిస్తున్న ధనిక వర్గాల దోపిడీ ఇక జరగదని, వారు అధికారం చెలాయించలేరని, దేశంలో జరుగుతున్న ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సామాజిక విప్లవ మహా ప్రవాహంలో కొట్టుకుపోతారని స్పష్టం చేశారు.

శ్రీ అన్నెం సంజీవయ్య వందన సమర్పణ చేశారు.

విజయవాడ

నిన్న ఉదయం కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఎన్నికల ప్రచార కార్యక్రమం ఇక్కడ ప్రారంభమైంది. సిటీ కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ అహ్మద్ హాట్లాడుతూ కాంగ్రెసు తప్ప, ఏ పార్టీ దేశాభ్యుదయాన్ని సాధించలేదని స్పష్టం చేశారు. జనసంఘం, ముస్లిం లీగ్ వంటి మత తత్వ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని హిందువులు, ముస్లింలుగా విడదీయాలని కోరుతున్నాయన్నారు. జాతిని ప్రజలను మైనారిటీగా కృషి చేస్తే, తమ దేశాభ్యుదయం సాధించలేమన్నారు.

మరిగా రాజకీయ పార్టీలను ప్రస్తావించి ఈ పార్టీలన్నీ వివిధ రాష్ట్రాలలో కొన్ని కొన్ని స్థానాలకు మాత్రమే పోటీ చేస్తున్నాయని, అందువల్ల, వారు పోటీ చేస్తున్న అన్ని స్థానాలను గెలుచుకున్నా, ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేవని, అందువల్ల ఆ పార్టీలకు వోటు చేసినందువల్ల ప్రయోజనం ఏమీ లేదని అన్నారు.

ఏ యే అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నది సమస్య కాదని, పార్టీ ఆశయాలు, కార్యక్రమాలకు ఓటు పట్టి ప్రజలు వోటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్టీ అభ్యర్థులకు కొందరు కాంగ్రెసువాదులే వెన్నుపోటు పొడుస్తున్నారని తెలుస్తున్నదని, అయినా మనం భయపడ వలసిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెసు మతో సంస్థ ఏ కొందరి వ్యక్తుల ప్రాబల్యం మీదో ఆధారపడిలేదని, ఆ వ్యక్తులు వ్యతిరేకంగా పని చేసినవారు నాశనం కావడం తప్ప కాంగ్రెసుకు ఏమీ నష్టం లేదన్నారు.

ఈ సభకు సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెండ్ల పాపాజీ అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ రదలవాడ వెంకట్రావు స్వాగతం పలికారు.

శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, మల్లెల శ్రీరామమూర్తి, కాట్రగడ్డ రాజగోపాలరావు శ్రీ మతీమాన్‌ఖాన్ (గుంటూరు) ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ అహ్మద్ హిందీలో చేసిన ప్రసంగాన్ని శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు తెలుగులోకి అనువదించారు.

శ్రీ ఇస్మాయిల్ తమ ప్రసంగంలో కాంగ్రెసు ఆవాడు ఒక గొప్ప ప్రయోగం చేస్తున్నదన్నారు. దేశంలోకల్లా పెద్ద ధైవందవల్ల ఆ పార్టీ చరిత్రాత్మక, విప్లవాత్మక ప్రయోగం సాధించగలుగుతున్నదని, ఇతర పార్టీలు, అట్టి సాహసం చేయలేక పోతున్నాయని అన్నారు.

ఆంధ్రలో 287 స్థానాలో 150 స్థానాలు బలహీన వర్గాలకు ఇవ్వటంవల్ల రాజకీయ అధికారాన్ని ఇప్పుడు బలహీనవర్గాలకు వంచిపెట్టే ప్రయోగం చేస్తున్నామని ఈ ప్రయోగం అత్యంత జరుపదగ కాగల దని శ్రీ ఇస్మాయిలు ఆశించారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయం విషయం ప్రస్తావించేప్పటికి సభలో కొంత అలజడి బయలు దేరింది. కొందరు సభికులు ప్రశ్నించటం మొదలు పెట్టారు. శ్రీ ఇస్మాయిల్ వోపికగా సమాధానమిస్తూ, శ్రీమతి భవరాంబకు కొంత వ్యతి రేకత ప్రదర్శితమయ్యిందని అభిప్రాయం విజయవాడకు ఒకముస్లిం అభ్యర్థి వుంటే బాగుంటుంది అని కొందరు సూచించారని శ్రీ ఖదూస్ సాహెబ్‌ను 6 సంవత్సరాలపాటు కాంగ్రెసులోనుండి బహిష్కరించినట్లు తీర్మానం నిర్ణయించటం జరిగిందన్నారు.

ఆంధ్రలో పొగాకు సంక్షోభం: ఎగుమతి ద్వారానే పరిష్కారం

పి.బి.కె.మూర్తి వివరణ: అభివృద్ధికి, మార్కెటింగ్ సమన్వయం లోపమే ఈ పరిస్థితికి కారణం

నూజివీడు, ఫిబ్రవరి 20 : ఆంధ్రప్రదేశ్‌లో "పొగాకు సంక్షోభానికి కారణం అభివృద్ధికి, మార్కెటింగ్‌కు సమన్వయం లేక పోవడమేనని పొగాకు విభజితి అభివృద్ధి సంఘపు అధ్యక్షుడు శ్రీ పి. బి. కె. మూర్తి చెప్పారు.

శ్రీ మూర్తి నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, తూడి పొగాకు నిల్వలకు సంబంధించిన వివిధ సమస్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానం మధ్య రకం (ఫ్లాండర్స్) ఫ్లుక్యూర్డ్ వర్జీనియా పొగాకును అధికంగా ఉత్పత్తి చేశారన్నారు. వేలి రకం పొగాకు పండించడానికి అనుకూలమైన సారం లేని భూములలో ఈ పంటను పండించినందువల్ల నాసి రకం పొగాకు వచ్చిందనీ, దీనిలో క్లోరిన్ ఉన్నదనీ ఆయన తెలిపారు.

ఈ ఏడాది పొగాకు పంట రకాన్ని అందుకుంది. గత ఏడాది 10.5 కోట్ల కె. జి. ల తూడిపొగాకు పండగా, ఈ ఏడాది 15 కోట్ల కె. జి. ల పొగాకు పండిందని శ్రీ మూర్తి చెప్పారు. ఇందువల్ల 450 లక్షల కె. జి. ల పొగాకు మిగులు ఏర్పడిందనీ దీనిని ఎగుమతి చేయడానికి, కేంద్రప్రభుత్వం తగు అవకాశాలను కనుగొంటే తప్ప, ఈ సమస్య పరిష్కారం కాదన్నారు.

తూడి పొగాకు అధికంగా నిల్వ ఉండి పోవడానికి కారణాలను శ్రీ మూర్తి వివరిస్తూ, తయారైన పొగాకుపై అధికంగా విగ్నేజ్ సుంకం విధించడం వల్ల దేశంలో ఆ పొగాకును సిగరెట్టుకు వినియోగించడం తగ్గిందనీ, భారతదేశం నుంచి ఫ్లుక్యూర్డ్ వర్జీనియా పొగాకు దిగుమతిలో బ్రిటిష్ కోత విధించిందనీ చెప్పారు.

పొగాకు బోర్డు విధులాణ సరిగా జరిగితే, దానిని నిర్మూలించడం సరియైనదని కాదనలేదని శ్రీ మూర్తి చెప్పారు.

పొగాకు రైతుల రక్షణకు ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి

ఎగుమతుల ప్రోత్సాహకాలు జాయింటు డైరెక్టరు శ్రీమతి లక్ష్మికి పొగాకు రైతుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నుంబూరు, ఫిబ్రవరి 20 : ప్రతిసంవత్సరం 250 కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చి పెడ్తే, పొగాకు ఉత్పత్తిదారుల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఈ సంవత్సరం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినట్లే పొగాకు రైతులు సమావేశంలో అనేకమంది కేంద్ర ప్రభుత్వ విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖ ఎగుమతుల ప్రోత్సాహక జాయింటు డైరెక్టరు శ్రీమతి ఎ. ఎల్. కె. లక్ష్మికి నివేదించారు.

స్టేటు (శీతలీకరణ కార్పొరేషన్ రైతుల వద్ద నిల్వవున్న పొగాకును కొనుగోలుకి సిద్ధంగా వున్నారని చెంటనే ప్రకటించాలని రైతుల ప్రతినిధి, వ్యాపారుల ప్రతినిధి, ఆగ్రోమార్ట్, శాఖ ప్రతినిధులతో కూడిన ఒక ఉపసంఘాన్ని నెలకొల్పి రైతులకు కనీస వేతనం సాధించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదివరలో కుదుర్చుకున్న అంగీకారం ప్రకారం సామాన్య ఫ్లాక్సరింగు కంపెనీలు కొంటూవున్న 100 మిలియన్ల కె. జి. ల పొగాకుకు బదులు అంగీకరించిన దరకు ఇంటనే కొన వీల్లుట్లు చేయాలని వారు అన్నారు.

పొగాకు బోర్డు స్థాపించాలని ఐ.ఎన్.టి.యు.సి. వంటి కార్మికుల గత సంవత్సరంకిందటా లుక్కు పోటు రు. 550 లు లుక్కి ఈ సంవత్సరం 250 రూపాయల

తెలంగాణా పట్ల ప్రధాని రెండు నాల్కల ధోరణి

సోషలిస్టు నాయకుడు శ్రీ ఫెర్నాండెజ్ విమర్శ: ప్రత్యేక రాష్ట్ర వాదనకు పూర్తి సమర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : తెలంగాణా సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రెండు నాల్కల దోరణిని అనుసరిస్తున్నారని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ తెలంగాణా ప్రాంతంలో మూడు రోజులు జరిపిన ఎన్నికల పర్యటన ప్రసంగాలలో స్పష్టం చేశారు.

ముల్కీ నిబంధనలపై హైకోర్టు వారు తాజాగా చెప్పిన తీర్పును ఉదహరిస్తూ ఈ నిబంధనలను హైకోర్టువారు కొట్టివేయడాన్ని బట్టి సత్వరం తెలంగాణా రాష్ట్ర నిర్మాణానికి పరిస్థితి స్పష్టమవుతున్నదన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు తెలంగాణాలో ప్రజల తిరుగుబాటు ఆవశ్యకత కలదని నొక్కి వక్కాణిస్తూ, తెలంగాణా రాష్ట్ర నిర్మాణాన్ని తమ పార్టీ కోరుతున్నదన్నారు.

శ్రీ ఫెర్నాండెజ్ తెలంగాణా పర్యటనలో మిర్యాలగూడ, జంటనగరాలు, నిడ్దేట, వరంగల్లు, కరీంనగర్, కల్వకుర్తి సభలలో ప్రసంగించారు. తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థులకు విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి చోట అయనకు ఘన స్వాగతం లభించింది.

మూడు రోజుల పర్యటనను ముగించుకొని శ్రీ ఫెర్నాండెజ్ నేడు న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో సోషలిస్టు నాయకుడు శ్రీ సీతల్‌సింగ్‌స్కాన్రీ, మహారాష్ట్ర యువజన సభ అధ్యక్షుడు శ్రీ కేశవరావు జాదవ్ ఆయన వెంట ఉన్నారు. మహారాష్ట్ర లోజన రాష్ట్ర సోషలిస్టు పార్టీకుడు శ్రీ తుమ్మలచౌదరి ఈ బృందంలో చేరారు.

శ్రీ ఫెర్నాండెజ్ దేశ ఆర్థిక సమస్యలను గురించి ప్రస్తావిస్తూ లోక్‌సభ ఎన్నికల తరువాత గడిచిన సంవత్సర కాలపు అనుభవాన్ని బట్టి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె కింద ఉన్న కాంగ్రెసు పార్టీ వల్ల దేశంలో పేదరికం తొలగిపోదని ధృవపరిచారన్నారు. కాంగ్రెసు పార్టీ ధనికుల, గుత్త వ్యాపారుల పార్టీగా నిలిచిపోయిందని చెబుతూ కాంగ్రెసుపార్టీని ప్రతి చోట వోడించనిదే దేశంలో అభివృద్ధి, అభ్యుదయం అసాధ్యమని నొక్కి వక్కాణించారు.

55 స్టెయిన్‌లెస్‌స్టీల్ రేకుల స్వాధీనం

బొంబాయిలో చోరీ అస్తి హైదరాబాద్‌లో పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : ఇక్కడి మోతిగల్లీలోని ఒక నగర పారిశ్రామికవేత్త ఇంటిమండి 60 వేల రూపాయలకు స్మెబడి విలువకలిగిన దిగుమతి చేసుకున్న 55 స్టెయిన్‌లెస్‌స్టీలు షీటులను షాఖనయత్‌గంజి డి. ఎస్. పి., ఎస్. పి.లు స్వాధీనపరచుకున్నారు. బొంబాయి పోలీసుల అభ్యర్థన మేరకు యిలా స్వాధీన పరచు కోవడం జరిగింది.

బొంబాయి రేవులో విడుదల తీసుకోవలసిన జపాను నుండి దిగుమతి అయిన 100 స్టెయిన్‌లెస్ స్టీలు షీటులు అపహరింపబడినాయని యల్లోగేటు పోలీసు స్టేషను వారికి జనవరి 17న దేవిషిప్పింగ్ ఏజన్సీవారు ఫిర్యాదు చేశారు. బొంబాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుకు పూనుకున్నారు. ఈ సందర్భంలో బొంబాయి వోరియంట్ ట్రాన్సుపోర్టుకు సంబంధించిన కొంతమంది సిబ్బందిని అరెస్టు చేశారు. బొంబాయిలో 45 షీటులు దొరికాయి.

నరేంద్ర ఇండస్ట్రీస్ కోసం ఫిబ్రవరి మొదటి తేదీన ఆంధ్రగూడ్సుకారియర్స్ ద్వారా 55 షీటులను హైదరాబాద్‌కు రవాణా చేసినట్టు దర్యాప్తులో తెలియవచ్చింది.

బొంబాయి యల్లోగేటు పోలీసు స్టేషనుకు చెందిన డి. ఎస్. ఆర్. డి. టాంజే, ఎస్. ఆర్. బాడ్గేలు హైదరాబాద్ వచ్చారు. డిసిపి—II, ఎ. పి. పి.ని కలుసుకున్నారు. షాఖనయత్‌గంజి పోలీసు స్టేషన్ ఎస్. ఐ.కి, డి. ఎస్. ఐ.కి ఆ పనిని ఎ. పి. పి. అప్పగించారు.

మొత్తం చోరీ అస్తిని శ్రీ విజయ కుమార్ ఇంటి నుండి స్వాధీన పరచుకున్నారు. మిగతా దర్యాప్తును బొంబాయి నగరపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భారతలో పర్యటిస్తున్న సోవియ... జానపద నృత్య కళాకారులు శ్రీ అలుగోర్ మైసియేన్ నాయకత్వాన, భారత్‌లో సోవియట్ రాయబారి శ్రీ సెగోవ్‌తో కలిసి ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నప్పుడు తీసిన పోటో.

నేడే నిక్సన్ పెకింగ్ రాక

(1వ పేజీ తరువాయి)

గువాను నుంచి అమెరికన్ కొత్త విదేశాంగ విధానాన్ని గురించి ప్రకటన చేశామని అప్పటి నుంచి ప్రపంచంలో అది నిక్సన్ సూత్రంగా పేరు పడిందని ఆయన అన్నారు.

అంతకు ముందు హోనోలూలులో విడోలు సభలో శ్రీ నిక్సన్ ప్రసంగిస్తూ 1941 డిసెంబర్ 7న ప్రపంచ యుద్ధానికి నాంది అయిన పెనాయ్ ఇప్పుడు ప్రపంచ శాంతికి దోహదం చేసే యాత్రకు ప్రారంభ స్థలం కావాలని అమెరికన్లు ప్రార్థన జరపగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

చైనా—అమెరికాలమధ్య చర్చలు నేడే ప్రారంభం

వాషింగ్టన్, ఫిబ్రవరి 20 : సోమవారం నుంచి పెకింగ్‌లో ప్రారంభం కానున్న అమెరికా—చైనా చర్చలు అధినేతల స్థాయిలోనూ విదేశాంగ మంత్రుల స్థాయిలో యింకా యితర అధికారుల స్థాయిలో కూడా జరిగే అవకాశాలున్నట్లు యిక్కడ అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షులు శ్రీ రిచర్డ్ నిక్సన్, చైనా పార్టీ అధినేత మావోసేటుంగ్‌లోను చైనా ప్రధానమంత్రి చౌఎన్‌లైతోను చర్చలు జరుపుతున్నప్పుడే విదేశాంగమంత్రి శ్రీ విలియం రోజర్స్ చైనా కొత్త విదేశాంగ మంత్రి చిపెంగ్‌ఫీతో చర్చలు జరుపగలరని తెలుస్తోంది. అంతేగాక అమెరికా విదేశాంగ శాఖలో దూరప్రాచ్య వ్యవహారాల సహాయ మంత్రి మార్షల్ గ్రీన్ చైనా సహాయ మంత్రి శ్రీ చాంగ్‌చెన్‌చిన్‌తో సాంకేతికమైన అంశాలపై చర్చలు జరుపగల సూచనలు ఉన్నాయి.

అమెరికా అధినేత చైనా పార్టీ అధ్యక్షునితో రెండు పర్యాయాలు చర్చించగల అవకాశాలున్నాయి. ఈ సమావేశంలో ఒకటి పెకింగ్‌లోను రెండవది హాంగ్‌కాంగ్‌లోను జరుగవచ్చును మొదటి విడత చర్చ వారం ప్రారంభంలోనూ రెండో విడత చర్చలు వారాంతాన శనివారం నాడు కాని ఆదివారంనాడు కాని జరుగుతాయి.

ఇంతవరకు చర్చనీయాంశాలు పట్టి అధికారికంగా తయారు చేసి ప్రకటించకపోయినప్పటికీ అభిజ్ఞుల అంచనాను బట్టి ఈ దిగువ అంశాలపై చర్చలు జరుగుతాయి. తైవాన్ సమస్య ఇండోచైనాలో యుద్ధం. ఆసియాలో జపాన్ నిర్వహిస్తున్న పాత్ర, కొరియా విభజన అనే అంశాలు. మాస్కో, పెకింగ్ వాషింగ్టన్ ప్రభుత్వాల మధ్య సంబంధాలపై కూడా చర్చలు జరుగుతాయి.

శ్రీయుతులు రోజర్స్ గ్రీన్‌లు ఇరువురు చైనా మంత్రులతో సంయుక్త ప్రకటనకు సంబంధించి చర్చించుతారు.

చైనా అమెరికాల మధ్య దవుత్య సంబంధాలు లేకపోవటం దృష్ట్యా శ్రీ గ్రీన్ శ్రీ వాంగ్‌లు ఈ రెండు దేశాల మధ్య కొత్త పద్ధతిలో ఉత్తర ప్రత్యుత్తరాలు సరిలం ధాలంజే హార్నాన్వేషణ జరుపుతారు.

నిక్సన్ పర్యటనపై నవద్వైనా వార్తా సంస్థ ప్రకటన

పెకింగ్, ఫిబ్రవరి 20 : అమెరికా అధ్యక్షులు శ్రీ రిచర్డ్ నిక్సన్ సోమవారంనాడు చైనా చేరుకుంటున్న తరుణంలో చైనా పత్రికలకు సమైనా వార్తాసంస్థ 58 సంవత్సరాలున్న వార్తను విడుదల చేసింది. ఇంత సుదీర్ఘమైన ప్రకటనపోయిన జాబితాలో నిక్సన్ పర్యటన వార్త పేలుడుకు దారితీసిన ఎన్నదగా నిలుచుతుంది అని ఇటీవల ఇటువంటి పరిస్థితులను అధ్యక్షుడు భుట్టో ఇప్పుడు ఎదుర్కొన్నగలడని అంటున్నారు.

ముస్లిలీగున యకుడు అబ్దుల్ క్యయూమ్ పెషావరునుంచి ఒక ప్రకటన చేస్తూ ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు ప్రాంతాలకు సోవియట్ ఆయుధాలు పెద్దఎత్తున చేరినట్లు వెల్లడించారు.

బెలూచిస్థాన్‌లో పరిస్థితి దళాలను అధ్యక్షుడు భుట్టోకు చెందిన పీపుల్స్ పార్టీ సమీకరిస్తున్నదని కూడా జాతీయ అవామీ లీగు పార్టీ నాయకుడు శ్రీ వలీఖాన్ ఆరోపించారు.

పాకిస్థాన్‌లో వివాదాస్పదంగా పరిణమించిన సైనిక శాసనం అమలు మార్చి నెల ఆఖరులోగా రద్దు కాగలదని ఇస్లామాబాద్‌లోని అధ్యక్షుని సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. అధ్యక్షుని సన్నిహిత వర్గాలలో కొందరు ఈ సైనిక శాసనం అమలును విమర్శిస్తున్నారు.

బెలూచిస్థాన్‌లో తిరుగుబాటు ప్రమాదం

పటాన్‌లకు రష్యా ఆయుధాల సప్లయి

కరాచీ, ఫిబ్రవరి 20 : పాకిస్థాన్‌లో సైనికశాసనం అమలు సమస్యపై రెండు రాష్ట్రాలలో బెలూచిస్థాన్, వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో బహిరంగ తిరుగుబాటు ప్రమాదాన్ని అధ్యక్షుడు భుట్టో ఎదుర్కొంటున్నట్టు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ రెండు రాష్ట్రాల గవర్నర్లను తొలగించాలని, సైనికశాసనం అమలును రద్దు చేయాలని రెండు రాష్ట్రాలలోను మెజారిటీ సీట్లు సంపాదించిన జాతీయ అవామీ లీగ్ పార్టీ నాయకుడు శ్రీ వలీఖాన్ పెషావర్ నుంచి తుది హెచ్చరిక చేశారు. ఈ రాష్ట్రాలలోని మరి రెండు ప్రతిపక్షాలు జమియత్—ఉలేమా—ఇస్లామీతో సహా ఈ వాదనను బలపరుస్తున్నవి. తమ కోరికను భుట్టో తీర్చనప్పుడు ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీలు స్వతంత్రత్వంగా సమావేశం కాగలవని కూడా వీరు ప్రకటించారు.

ఇదే సంభవమై తే 1958 లోను, 1964 లోను బెలూచిస్థాన్‌లోని పటాన్ తెగలు జరిపిన తిరుగుబాటు వంటి పరిస్థితులను అధ్యక్షుడు భుట్టో ఇప్పుడు ఎదుర్కొనగలడని అంటున్నారు.

మంగోలియాతో జపాన్ దౌత్య సంబంధాలు

టోక్యో, ఫిబ్రవరి 20: మంగోలియా జపాన్ దేశాలు దవుత్య సంబంధాలు ఏర్పరచుకొనేటందుకు నిర్ణయించుకున్నాయి. త్వరలోనే జపాన్ రాయబారి మంగోలియాకు, మంగోలియా రాయబారి టోక్యోకు వచ్చిన మవుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

ఆసియాలోని కమ్యూనిస్టు దేశాలలో మంగోలియాతో జపాన్ మొట్టమొదటి దవుత్య సంబంధాలను ఏర్పరచుకున్నది.

—ంః—

రాష్ట్రపతి గిరి థాయ్‌లెండ్ పర్యటన

బాంకాక్, ఫిబ్రవరి 20:రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మార్చినెలాఖరులో వాయుగోలాల పాటు థాయ్‌లెండ్‌లో పర్యటన జరుపుతారని అధికార్వర్గాలవారు నేడు చెప్పారు.

శ్రీ గిరి థాయ్‌లెండ్‌లో పర్యటించే తేదీ మరి తర్వాత అధికారికంగా ప్రకటిస్తారు. థాయ్ ప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ గిరి ఆ దేశంలో పర్యటించనున్నారు.

అధ్యక్షుడు నిక్సన్ గువామ్ రాక

గువామ్, ఫిబ్రవరి 20 : అమెరికా అధ్యక్షుడు నిక్సన్ రేపు చైనా బయలుదేరి వెళ్లబోయిన రాత్రి యొక్కడ గడిపేందుకు హవాయ్‌నుంచి నేడిక్కడికి వచ్చారు.

మధ్యప్రదేశ్, బీహార్‌లలో అధికారంలోకి రావచ్చునని జనసంఘం విశ్వాసం

బెంగుళూరు, ఫిబ్రవరి 20 : మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో అధికారం కైవసం చేసుకొనవచ్చునని, ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో ఇప్పటికంటే ఎక్కువ మెజారిటీ సంపాదించుకొనవచ్చునని తమ పార్టీ విశ్వసిస్తున్నదని పార్లమెంటు సభ్యుడు ఢిల్లీ ప్రదేశ్ జనసంఘంఅధ్యక్షుడు అయిన శ్రీ ఎల్. కె. అద్వానీ నిన్న ఇక్కడ అన్నారు.

రాజస్థాన్‌లో ఏకైక పెద్ద పక్షంగాను, మైసూరులో ప్రధాన ప్రతిపక్షంగాను ఏర్పడవచ్చునని జనసంఘం ఆశిస్తున్నట్లు కూడా ఆయన రానున్న ఎన్నికలను గూర్చి మాట్లాడుతూ అన్నారు.

సభాపతి పదవులో ఉన్నవారికి పార్టీ టిక్కెట్లు ఇవ్వరాదని కొత్త కాంగ్రెసు చేసుకున్న నిర్ణయం అవమానకరమైనదని శ్రీ అద్వానీ అభివర్ణించారు. ప్రజాస్వామిక వాదులు, ప్రత్యేకించి అఖిల భారత సభాపతుల మహాసభ ఈ విధ్వంసాన్ని గమనించాలని ఆయన కోరారు.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్ (సేమల్ జెమ్)

3 బాండ్ ఆల్ వెదర్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర రూ. 165/—

ప్రతి గ్రామానికి మరియు పట్టణానికి కూడా నెలసరి వాయిదా రూ. 10 ఎంపున సంపద బను. ఇంగ్లీషులోనే వ్రాయండి.

A. E. CORPORATION (A.V.)
Post Box No. 2117, DELHI—7

ది ఆల్ ఇండియా ఆర్యవైశ్యసమాజంవారిప్రకటన

రిజిస్టర్డు ఆఫీసు : 177, నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్, మద్రాసు-1.



ఆర్య వైశ్య భగవత్ భాగవత భక్తాదు లెల్లరకు తెలియజేయడం ఏమనగా, పై సమాజం వారు (తిరుపతి) తిరుమలలో జరుగు శ్రీవారి (తెప్ప) ప్లవోత్సవ సమయమున పై సమాజమువారి రామానుజకూటము నందు 25—2—72 మొదలు 29—2—72 తేదివరకు జరుగు తదియారాధనము(శేష సమారాధనకు)అందరువిచ్చేయవలయునని కోరుచున్నాము. పై సమారాధనకుగాను పనూలుకు గాను సమాజం గుమాస్తాలను గాని మరి యెవ్వరిని గాని పంపించలేదు. విరాళము లొసంగువారు పై అడ్రస్సుకు పంపవలయునని కోరుచున్నాము.

గౌరవ కార్యదర్శి
నాదెళ్ల ఆనందం శెట్టి
29F, N.S.C. బోస్ రోడ్, మద్రాసు—1.

అధ్యక్షులు
పరమార్థభూషణం
నాదెళ్ల సంపత్తు శెట్టి.

PALAYAKAT CO. PVT. LTD. MADRAS
REGD. TRADE MARK
80° x 80°
మద్రాసు పాలయకాట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.1

లుంగీలుకును జెబురుమాళ్లుకును
మాయిక్క
శంఖు
మార్కు

వైద్య నిపుణుల రాక!
తర్క వ్యాధులు, ఆస్మా, పక్షవాతం బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు
Dr. R. V. రావు R.M.P. (Ind) S.M.P.

క్రింది కేంద్రాలకు ప్రతివారు వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, పక్షవాతం, ఆస్మా, దగ్గు, రొమ్ముకాచం, నరముల బలహీనత, దాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదింపుకు ఫీజు రు. 3/— సంప్రదించే వేళలు: ఉ. 8 నుండి సా. 4 వరకు

21	— రాజమండ్రి	శాంతినివాస్ హోటల్, మెయిన్ రోడ్.
22	— తాడేపల్లిగూడెం	శాంతినివాస్, (రైల్వేస్టేషన్ ఎదురుగా).
23	— విజయవాడ	మోడరన్ కేఫ్, చామర్రంగం చౌక్.
24 & 25	— గుంటూరు	ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్‌రోడ్డు.
26	— ఒంగోలు	హోటల్ అభిరామ్, మెయిన్‌రోడ్.
27	— నెల్లూరు	శ్రీ కోమలాంధ్ర, జె. జి. స్ట్రీట్.
28	— తిరుపతి	హోటల్ శ్రీనివాస్, రైల్వేస్టేషన్ దగ్గర.
29	— మద్రాసు	ఉడ్‌లాండ్స్, రాయపేట

KARTHIKEYA VAIDYASALAI,
PALNI [Tamil Nadu]

'దేశాన్ని నియంత్రత్వం వైపు నడిపించడంలేదు'

ప్రధాని స్పష్టీకరణ: ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడమే తన లక్ష్యమని వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 20 : దేశంలో సుస్థిరతకోసం కేంద్రంలోను, రాష్ట్రంలోను ఒక పార్టికి వోటు చేయవలసిందిగా ప్రజలను కోరడాన్ని బట్టి మీరు నియంత్రత్వం వైపు దేశాన్ని నడిపించడం లేదా అన్న ఆలోచన కలదని పత్రికలవారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని నేడు ప్రశ్నించారు.

ఈ ప్రశ్న వినగానే శ్రీమతి గాంధి పదనంలో కొద్దికోపం కనిపించింది.

శ్రీమతి గాంధి వెంటనే ఇలా సమాధానం చెప్పారు :

నియంత్రత్వమంటే మీ ఉద్దేశం ఏమిటి? ప్రజాస్వామ్యం గురించి ఇతరులు అనుకునే అభిప్రాయానికి నా అభిప్రాయానికి పూర్తిగా వ్యత్యాసం వుంది. అన్ని విషయాలలో ప్రజలు పాల్గొనడం ప్రజాస్వామ్యమని నా ఉద్దేశం. ఎవరూ కూడా నియంత కాకుండా వుండాలన్న తలంపుతోనే ప్రజలు పటిష్టం కావాలని నేను ప్రయత్నిస్తున్నాను.

తిరుగుబాటుచేసినకాం గెస్ వాదులు

తిరుగుబాటు చేసిన కాంగ్రెసువాదుల గురించి ఒక విలేకరి ఇలా ప్రశ్నించారు.

తిరుగుబాటు చేసిన కాంగ్రెసువాదులవల్ల పార్టీకి ప్రమాదం వున్నదా ?

ప్రధాని : వారికి వారే ప్రమాదం తెచ్చుకుంటున్నారు.

కొత్త కాంగ్రెసులో డి. ఎస్. కె. పాత్ర తెలుసుకున్నది కదా మీ అభిప్రాయం ఏమిటి అని మరొక విలేకరి ప్రశ్నించగా ఆమె వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

నేడు బెంగుళూరులో జరిగిన బహిరంగ సభలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ బంగ్లాదేశ్‌నుంచి శరణార్థులు లక్షలాదిగా వచ్చినప్పటికీ లోక్‌సభ ఎన్నికల సందర్భంలో తమ పార్టీ ప్రజలకు చేసినవాగ్దానాలకి కొన్నింటిని నెరవేర్చినదని, కాని రాష్ట్రాలలో కూడా కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మరింత కట్టుదిట్టంగా అమలు పరచడానికి వీలు కలుగుతుందని చెప్పారు.

శ్రీమతి గాంధి గోవా పయనం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిపై సూరు రాష్ట్రంలో మూడు రోజుల ఎన్నికల పర్యటన ముగించుకుని నే డిక్కడనుంచి బి.ఎ.ఎఫ్. విమానంలో గోవా వెళ్లారు.

విమానాశ్రయంలో ఆమెకు రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

—ంః—

అధ్యక్షుడు నిక్సన్ గువామ్ రాక

గువామ్, ఫిబ్రవరి 20 : అమెరికా అధ్యక్షుడు నిక్సన్ రేపు చైనా బయలుదేరి వెళ్లబోయిన రాత్రి యొక్కడ గడిపేందుకు హవాయ్‌నుంచి నేడిక్కడికి వచ్చారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకుసదుపాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్,ఫిబ్రవరి 20: చిన్న రైతులు సన్నకారు రైతులు, వ్యావసాయిక కార్మికుల అభివృద్ధి సంస్థలు వాడుకున్న ఋణాల వల్ల ఉత్పన్నమయ్యే అవసరాల నిమిత్తం రొక్కపు నిల్వలు, తేలిగ్గా డబ్బుగా మార్చుకో వీలైన ఆస్తులు ఉంచుకోవాలన్న నిబంధననుంచి అన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను కేంద్ర ప్రభుత్వం మినహాయించింది.

రిజర్వు బ్యాంకు సిఫార్సుపై కేంద్రం ఈ చర్య గైకొన్నది. ఇది మూడు సంవత్సరాలవరకు అమలులో ఉంటుంది.

రక్షణనిధికి అటవీ శాఖవారి విరాళం

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. రావు రు. 266915.26 లను ప్రత్యేక రక్షణనిధికి విరాళంగా ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు అందజేశారు. అటవీ శాఖలోని గెజిటెడ్ ఉద్యోగులు రెండు రోజుల వేతనాన్ని, ఎన్. జి. జి. వో. లు ఒక రోజు వేతనాన్ని విరాళంగా ఇచ్చారు. ఆ మొత్తం రు. 55124.26. వివిధ కంట్రాక్టర్లు విరాళంగా ఇచ్చారు. అటవీ అటవీశాఖ సర్కిల్ అధికారులు రు. 26612లు విరాళంగా పంపి ఉన్నారు. ఆ విధంగా మొత్తం 293527.26 రక్షణనిధికి విరాళం ఇచ్చారు.

యువజన విజ్ఞాన సమితి హర్షోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 20: పిల్లలం అంటే పాటతో భారత సంస్కృతి తులతూగి వెబ్బతింటున్నదని గాంధి అనుపత్రి మాజీ డిరెక్టరు డాక్టర్ ఎస్. ఆర్. వి. శాస్త్రి అన్నారు. సీతాఫలమండి వేదపాఠశాల వద్ద యువజన విజ్ఞానసమితికి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌చాన్సిలర్ శ్రీ మోహన్ అధ్యక్షత వహించారు.

శ్రీ కె. ఆర్. సంతానం స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రాజేశం ప్రసంగించారు.

తెలంగాణా (ప్రభుత్వ) ఉపాధ్యాయుల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 20: ఉద్యోగుల పర్సీసు వివాదాల విషయంలో ఉన్నతాధికార సంఘం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయాలను అమలు పరచవలసిందిగా కోరుతూ ప్రభుత్వ గ్రేడ్—I, తెలంగాణా ఉపాధ్యాయుల సంఘం సర్వసభ్య సమావేశం నాడు తీర్మానం చేసారు.

అన్ని గ్రేడ్—I కేడరులను వెస్టింటనే జూనియర్ ఇంజనీర్లు, వర్కిలాల మాదిరి రు 300—600లు స్కేలులోకి గజిటెడ్ పదవులుగా మార్చాలని కోరారు. అసంతృప్తినిన్నాన్యాన్నితొలగించాలని కూడాకోరారు.

ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ వై. విష్ణుజనార్దన్, ఉపాధ్యక్షులు : శ్రీమతి రాజమ్మ, శ్రీ ఎం. బాలకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి : శ్రీ పి. సుబ్బరాయుడు, సంయుక్త కార్యదర్శులు : శ్రీ టి. పి. వంద్రశేఖరన్, శ్రీ ఎస్. రామమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీజి.వి. నరహరి, కోశాధికారి : శ్రీ వి.;అప్పారావు.

మహారాష్ట్రలో పూర్వ ప్రత్యర్థులమధ్యనే 54 స్థానాల్లో మళ్లీ పోటీ

బొంబాయి, ఫిబ్రవరి 20 : అయిదు సంవత్సరాల క్రితం ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులే తిరిగి యీసారి కూడా మహారాష్ట్రలో 54 నియోజక వర్గాలలో పోటీ చేస్తున్నారు. అయితే వీటన్నిటిలో ముఖాముఖి పోటీ మటుకు లేదు.

ఇలామట్టి సరస్సరం పోటీకి నిలబడిన పోటీప్రత్యర్థులలో ఆరుగురు మంత్రులు, మహారాష్ట్ర శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ నాయక్, మహారాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ శంకరరావుగిజెంలు కూడ వున్నారు.

రత్నగిరి జిల్లాలోని బిప్లస్‌నియోజకవర్గంలో యీసారి వ్యవసాయ మంత్రి శ్రీ సవంత్‌కు, జనసంఘ్ అభ్యర్థి శ్రీ ఘోష్‌కు ముఖాముఖి పోటీ జరుగుతున్నది. వీరిరువురు, మరో యిద్దరు 1967 లో కూడ యిదే నియోజకవర్గంలో పోటీ చేశారు.

సహాయ మంత్రులు శ్రీయుతులు ఎస్. జి. పాటిల్, టి. డి. దేశ్‌ముఖ్, ఇ. బి. నింబాల్కర్, ఎస్. గి. పాటిల్, డి. ఎస్. జన్‌తాప్‌లు కూడా షిడ్యూల్‌లో తాము ఎదుర్కొన్న ప్రత్యర్థులనే యీసారి కూడా ఎన్నికలలో ఎదుర్కొన వలసి వస్తుంది. 1967 ఎన్నికలలో సోలాపూరు దక్షిణ నియోజకవర్గంలో పోటీచేసిన ముగ్గురు అభ్యర్థులే శ్రీయుతులు శివదేవే (కాం. ఎం. ఎస్.ఎ.), శ్రీ పి. వై అంబాస్కర్, (ఇం), డి. వి. పట్వారే (రిపబ్లికన్)లు యీసారి కూడా పోటీచేస్తున్నారు.

బొంబాయి నగరంలోని రెండు నియోజక వర్గాలలో సంస్థా కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ పట్కార్, శ్రీ రేవాల్‌లు తమ పూర్వ ప్రత్యర్థులైన సి. పి. ఐ. అభ్యర్థులు శ్రీ జగ్‌తాప్, శ్రీ దుమేలతో తిరిగి పోటీచేస్తున్నారు.

గ్రేడ్-1 తెలంగాణా (ప్రభుత్వ) ఉపాధ్యాయుల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 20: ఉద్యోగుల పర్సీసు వివాదాల విషయంలో ఉన్నతాధికార సంఘం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయాలను అమలు పరచవలసిందిగా కోరుతూ ప్రభుత్వ గ్రేడ్—I, తెలంగాణా ఉపాధ్యాయుల సంఘం సర్వసభ్య సమావేశం నాడు తీర్మానం చేసారు.

అన్ని గ్రేడ్—I కేడరులను వెస్టింటనే జూనియర్ ఇంజనీర్లు, వర్కిలాల మాదిరి రు 300—600లు స్కేలులోకి గజిటెడ్ పదవులుగా మార్చాలని కోరారు. అసంతృప్తినిన్నాన్యాన్నితొలగించాలని కూడాకోరారు.

ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ వై. విష్ణుజనార్దన్, ఉపాధ్యక్షులు : శ్రీమతి రాజమ్మ, శ్రీ ఎం. బాలకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి : శ్రీ పి. సుబ్బరాయుడు, సంయుక్త కార్యదర్శులు : శ్రీ టి. పి. వంద్రశేఖరన్, శ్రీ ఎస్. రామమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీజి.వి. నరహరి, కోశాధికారి : శ్రీ వి.;అప్పారావు.

బర్మా ప్రభుత్వంతో బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం చర్చలు

రంగూన్, ఫిబ్రవరి 20: బంగ్లాదేశ్‌నుంచి ఇక్కడకు వచ్చిన అధికార బృందం బర్మానుంచి 250000 టన్నుల బియ్యం కొనుగోలు బర్మానుంచి యుద్ధ కైదీల బదలాయింపు సమస్య పై నిన్న బర్మీస్ అధికారులతో చర్చలు ప్రారంభించారు.

బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. కరీం నాయకత్వాన నలుగురు సభ్యులతో కూడిన బృందం మొన్న రాత్రి రంగూన్ వచ్చింది.

బియ్యం కొనుగోలుతోపాటు, గత డిసెంబర్‌లో భారత్— పాకిస్థాన్ యుద్ధ కాలంలో బర్మాకు వెళ్లిన శరణార్థుల సమస్యను గురించి కూడా ఈ బృందం బర్మా అధికారులతో చర్చలు జరుపుతుంది.

బంగ్లాదేశ్ పట్ల తమ విదేయత ప్రకటించిన పెకింగ్‌లోని మావో పాకిస్థానీ దవుత్యాధికారిని తీసుకు వచ్చే విషయంలో బర్మా సహాయాన్ని ఈ బృందం కోరగలదని అధికారవర్గాల వారన్నారు.

ప్రధాని హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

కార్యక్రమాలను బలపరచడాన్ని కొనసాగిస్తానని గోవా ముఖ్యమంత్రి శ్రీ ఎందోద్కర్ చేసిన పత్రికాప్రకటనపై ప్రధాని వ్యాఖ్యానిస్తూ అయన పెక్కు సంవత్సరాలపాటు అధికారంలో వున్నా ప్రజలకు ఏమీ మం

రాష్ట్రాల అధికారాలపై కేంద్రప్రభుత్వ జోక్యం

—శ్రీ మధుదండవతే ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రాష్ట్రాలకు రాజ్యాంగంలో పొందుపరచబడివున్న అధికారాల పరిధిలోకి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని రావటం జరుగుతున్నదని ఆరోపిస్తూ సోషలిస్టు నాయకులు శ్రీ మధు. లిమాయే తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

రాజస్థాన్ వర్కింగు జర్నలిస్టులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీ మధులిమాయే ప్రధానమంత్రి తమ రాష్ట్రాలతో అధికారానికి రాకపోయినట్లయితే అర్థిక ప్రగతి సాధ్యం కాదు అని అన్నారు. యీ సిద్ధాంతం మాల ప్రమాదకరమైంది అన్నారు. పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో కూడా ఇదే విధంగా కేంద్రంలో వున్న పార్టీయే రాష్ట్రాలలో కూడా ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి అంటున్నారు అని అంది మంచి సిద్ధాంతం కాదని, శ్రీ లిమాయే అన్నారు.

తమ పార్టీ రాష్ట్రాలు కేంద్రంపై ఎక్కువగా ఆధారపడి ప్రతి దానికి కేంద్రాన్ని అర్థించాలి అనుకోవటంలేదు అని శ్రీ లిమాయే అన్నారు. అయితే డి. ఎం. కె. పార్టీ కోరికలకు తమ పార్టీ కోరికలు తేడాలు వున్నాయి అని తాము పరిపాలన విశేంద్రీకరణను కోరుతున్నాము అని అయిన అన్నారు.

పంచాయితీలకు జిల్లా పరిషత్తులకు మధ్య పిలుపులకు ప్రత్యేక అధికారాలు ఇస్తూ రాజ్యాంగంలో కేంద్రానికి గల హక్కులను రాష్ట్రాలకు గల హక్కుల జాబితాలకు సవరించాలని శ్రీ లిమాయే కోరారు.

"అవినీతిని పెంచుకునే నినాదం"

రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారం

కరుణానిధి అప్పుల్ల ఉద్దేశాల : ఫెర్నాండెజ్ వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారం కావాలనుకోవటం తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి పిచ్చిపట్టైన ఉద్దేశ్యం లేదని, సామ్యవాద నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ అన్నారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, స్వయం నిర్ణయాధికారం కోర్కెను గురించి తాము తమిళనాడు ముఖ్యమంత్రితో మద్రాసులో చర్చించామని, శాసనసభల ఎన్నికల తర్వాత చర్చలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

కేంద్రం—రాష్ట్రాల సంబంధాలలో బాటు రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారంపై కూడా రాజకీయ పక్షాల చర్చలు జరుపుతామన్నారు. సంఘం వివేచిక ప్రాతిపదిక కావాలని శ్రీ కరుణానిధి అంగీకరించారని ఆయన అన్నారు.

రాష్ట్రాల అధికారాలు పెంచడానికి, జిల్లా పరిషత్తులు, పంచాయితీల అధికారాలు విస్తరించడానికి కొత్త రాజ్యాంగ నిర్ణయ సభ జరగాలని సోషలిస్టుపార్టీ కోరుతున్నదని శ్రీ ఫెర్నాండెజ్ తెలిపారు.

డి. ఎం. కె. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి డి. ఎం. కె. లోపే ప్రత్యర్థి నాయకత్వాన్ని నిర్మించడం, కేంద్రం జోక్యానికి అవుపూ శాంతిభద్రతల పరిస్థితిని సృష్టించడం కేంద్ర వ్యూహమని తెలుపుతూ, ఈ సందర్భంగా మద్రాసు, ఆవడి, కోయంబత్తూరులలో కార్మికుల ఆల్లర్లను ఆయన పేర్కొన్నారు.

ఆదిలాబాద్, ఫిబ్రవరి 20 : రొడేషియా సమస్యపై భద్రతా సంఘంలో బ్రిటన్ పిటో చేసిన తీర్మానాన్ని తిరస్కరించటం పెట్టాలని భద్రతా సంఘాన్ని ఆఫ్రికా రాజ్యాల సమైక్యతా సంఘంవారు కోరారు.

ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి

బదరీ విశాల్ పిట్టీ విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : తెలంగాణావారికి సంబంధించిన సర్వీసు సమస్యలు, తదితర వర్గాల సమస్యలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు వల్లనే పరిష్కారం కాగలవన్నది ముల్కీ నిబంధనలు చెల్లవని హైకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల నిరూపితమవుతున్నదని మహారాజగంజునుండి ఎస్. టి. పి. ఎస్. అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ బదరీవిశాల్ పిట్టీ అన్నారు. ప్రత్యేక తెలంగాణా సాధనకు తాము కృషి చేస్తామన్నారు.

టి. పి. ఎస్. అభ్యర్థుల విజయానికి కృషి చేయవలసిందిగా విద్యార్థులకు శ్రీ ఎం. శ్రీధరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రామన్న ఎన్నికలలో ఎస్. టి. పి. ఎస్. అభ్యర్థుల విజయానికి కృషి చేయవలసిందిగా పాత బస్తీ విద్యార్థుల కార్యాచరణ సంఘంవారు విజ్ఞప్తి చేశారు.

సిబ్బంది సమస్యల పరిష్కారం

రామకృష్ణారావు విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : ముల్కీ నిబంధనలను కొట్టి వేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సమన్వయ సంఘం కన్వీనరు శ్రీ బి. బి. రామకృష్ణారావు నేడొక ప్రకటనలో కోరారు.

సర్వీసులను ప్రాంతీయీకరణ చేయడం ఒక్కటే మార్గాంతరమని, 1070 లోనే ప్రభుత్వానికి సూచించామని, దీనిపై చర్చలు ఒక దశ వరకు సాగి ఆంతకు మించి ముందుకు పోలేదని ఆయన అన్నారు. ముల్కీ నిబంధనలు చెల్లుతాయని సుప్రీంకోర్టు తీర్పునిస్తే బలవంతుని స్థితిలో ఉద్యోగులంతో చర్చలకు దిగవచ్చునని ప్రభుత్వం విశ్వసించిందని, ఇలాంటి తీవ్ర వైఖరి మరింత తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుందని ఆయన చెప్పారు.

వండిప్ నరేంద్రజీ వ్యాఖ్య

ముల్కీ నిబంధనలు చెల్లనేరవని హైకోర్టు తీర్పు ఇచ్చింది గనుక తెలంగాణా ప్రజల పాక్షుల పరిరక్షణకు ప్రభుత్వం పరిపాలనా సంబంధమైన చర్యలు అమలుజరుగాలని వండిప్ నరేంద్రజీ ఇక్కడ వ్యాఖ్యానించారు.

వాగ్దానాలు అమలుపరచబడాలనే నినాదం గల సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పాలిట ఇచ్చి ఉన్నందున తదుపరి క్రియా నిర్మాణం రాష్ట్రప్రభుత్వం త్వరితగతిని చర్యలు గైకొనాలని ఆయన కోరారు.

తెలంగాణాలో ఆందోళన జరిగినప్పటికీ తెలంగాణా ఉద్యోగుల విషయంలో అన్యాయాలు కొనసాగడం శోచనీయమని ఆయన అన్నారు.

మద్యం దొంగరవాణా చేస్తున్న లారీ పట్టివేత

పిటీ పోలీసుల చర్య

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : సుంకం ద్రవ్యాలుఅని ప్రచారపెట్టి రు. 10వేలవిలువైన అల్కహాల్ నింపబడిన 35 కొయ్య పెట్టెలతో మహారాష్ట్రనైపు వెడుతున్న ఒకలారీని నగర పోలీసులు నిన్న ఆటకాయించి, స్వాధీనం చేసుకున్నారు.

ఈ మద్యాన్ని జాల్నాకు రవాణా చేయటానికి దొంగ రవాణాదార్లు వుద్దేశించారు. ఈ సందర్భంలో పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

పెద్ద మొత్తంలో అల్కహాల్ రవాణా చేయబడుతున్నదనే సమాచారం అంది, సుల్తాన్‌బజార్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. వి. నారాయణమూర్తి నాయకత్వంలో ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. సుదర్శనరెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎహమ్మద్ తహసీన్‌లతో కూడిన పోలీసు బృందం దర్యాప్తు ప్రారంభించి, ముషీరాబాద్ వద్ద ఆ లారీని అటకాయించారు.

కోళ్ల పెంపకానికి ఋణాల మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: భూములు లేని వారికి కోళ్ల పెంపకానికై వ్యక్తిగత పథకం మీద చిన్న చిన్న మొత్తాలలో ఋణాలను యివ్వటానికి రిజర్వు బ్యాంకు నిర్ణయాన్ని సవరించబోతున్నట్లు కేంద్ర వ్యవసాయ సహాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే చెప్పారు.

అఖిలభారత కోళ్ళ పెంపకందారుల అరవార్షిక మహాసభలను ఆయన ప్రారంభిస్తూ కోళ్ళ పెంపకం పరిశ్రమను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం పూర్తి సహకారం చేయగలదని హామీ యిచ్చారు. ఈ మహాసభలు నాలుగు రోజుల జరుగుతాయి.

కోళ్ళ పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి సమావేశంలో శ్రీ అరోరా ప్రసంగించారు. ఈ ఉత్పత్తి రాష్ట్రాన్ని అవసరమైన మేరకు మొత్తంలో ఋణ సౌకర్యాలు అభివృద్ధి లేదని, మార్కెటింగ్ సౌకర్యాలు లేవని అన్నారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కలిసి యీ సమస్యలను పరిష్కరించటానికి ఏలు కలుగజేయగలదని ఆయన అన్నారు.

తెలుగులో ఇస్లాంపై రచనలకు ప్రోత్సాహం

తెలుగు ఇస్లామిక్ అకాడమీ స్థాపన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : ఇస్లాంకు సంబంధించిన ముఖ్యమైన గ్రంథాలను సరించి తెలుగులో ముస్లిం తెలుగు రచయితలే మౌలిక రచనలు, అనువాదాలను ప్రోత్సహించడానికి, వాటి ప్రచురణ ఏర్పాట్లు చేయడానికి ఇతరుల ఆంధ్రప్రదేశ్‌లో "తెలుగు ఇస్లామిక్ అకాడమీ" ఏర్పాటు చేయబడింది.

తెలుగు రచయిత, సమన్వయక శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మహమ్మద్ జైనుల్ ఆబిదీన్ అకాడెమి తొలి అధ్యక్షునిగా ఎన్నికైనారు. రిటైర్డ్ కలెక్టర్ శ్రీ మహమ్మద్ నూహీబుల్లా అకాడెమి కార్యదర్శిగా పనిచేస్తారు.

రాష్ట్రంలో ఇలాంటి అకాడెమి ఏర్పడడం ఇదే తొలిసారి. శ్రీ జైనుల్ ఆబిదీన్ అకాడెమి లక్ష్యాలను వివరిస్తూ, ఇస్లాం, ప్రవక్త మహమ్మద్ జీవితం, బోధనలు గురించి యితర మతాల ప్రజలకు బోధపరచడం తద్వారా భావ సమైక్యత సాధనకు కృషి చేయడం అకాడెమి లక్ష్యాలలో ఒకటని తెలిపారు.

అకాడెమి హైదరాబాద్‌లో ఫిబ్రవరి 12 13 తేదీలలో ముస్లిం తెలుగు రచయితల మహాసభ ఏర్పాటు చేసినట్టు. ఇస్లాంకు సంబంధించి ఇంతవరకు వెలువడిన సాహిత్యాన్ని సమీక్షించి, తెలుగులో దీనికి సంబంధించిన కొత్త గ్రంథాల తయారీ నాద్యతను వివిధ గ్రంథ కర్తలకు అప్పగించడం జరుగుతుంది.

కర్నూలులోని ఉస్మానియా కళాశాలకు చెందిన షేక్ దౌలాద్‌తో పాటు రాష్ట్రంలో సుమారు 20 మంది ప్రసిద్ధ ముస్లిం తెలుగు రచయితలున్నారని శ్రీ జైనుల్ ఆబిదీన్ తెలిపారు.

ఫిబ్రవరి 12, 13 తేదీలలో జరిగే మహాసభకు పెద్ద సంఖ్యలో హాజరు కావలసిందని ఆయన రాష్ట్రంలోని ముస్లిం తెలుగు రచయితలన్నారని శ్రీ జైనుల్ ఆబిదీన్ తెలిపారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వరంగల్లు బహిరంగసభకు విచ్చేసినప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఆమెకు స్వాగతం చెబుతున్న దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా ఆమె వెంట కారులో వున్నారు.



వరంగల్లులో గురువారం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి.

ఎన్నికలలో 37 మంది మాజీ మహారాజులు పోటీ

కాంగ్రెసు అభ్యర్థులుగా 27 మందికి టికెట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : రాజభరణాలు ప్రత్యేక సదుపాయాలు తేలి మాజీ మహారాజులు, రాజులు ప్రస్తుత శాసనసభ ఎన్నికలలో 1967తో పోల్చి చూచినప్పుడు తక్కువమంది పోటీ చేస్తున్నారు.

అయితే మధ్యప్రదేశ్‌లో పరిస్థితి వేరు. అక్కడి గ్వాలియర్ రాజమాత విజయరాజేసింధియా ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. 1967లో 23 మంది మాజీ మహారాజులు పోటీ చేస్తే ఈ సర్వాయం అక్కడ 21 మంది మాజీ మహారాజులు పోటీ చేస్తున్నారు.

అయితే అందులో 17 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేయడం మరొక విశేషం.

గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో మాజీ మహారాజుల బలం పరిగణించదగినదే. ఆ రాష్ట్రాలతోపాటు గుజరాత్, మహారాష్ట్రాల నుండి వచ్చిన నివేదికలను పరిశీలిస్తే రాబోయే శాసనసభ ఎన్నికలలో అయిదు రాష్ట్రాల నుండి 37 మంది మాజీ మహారాజులు పోటీ చేస్తున్నారు. 1967లో 60 మంది పోటీ చేశారు.

1967 ఎన్నికలలో గుజరాత్‌లో స్వతంత్ర పార్టీ తరపున మాజీ మహారాజులు పోటీ చేశారు. అయితే ఈ సర్వాయం ఒకే ఒక్క మాజీ మహారాజు స్వతంత్రపార్టీ అభ్యర్థిగా అక్కడ పోటీ చేస్తున్నారు. 1967లో స్వతంత్ర పార్టీ అభ్యర్థులుగా గుజరాత్ శాసనసభకు 11 మంది మాజీ మహారాజులు ఎన్నికైనారు.

ఈసారి గుజరాత్ శాసనసభ ఎన్నికలలో 10 మంది మాజీ మహారాజులు పోటీ చేస్తున్నారు. అందులో ఆరుగురు కాంగ్రెసు అభ్యర్థులు.

అయితే రాజస్థాన్‌లో అధికార కాంగ్రెస్ తరపున మాజీ మహారాజులు ఎవరూ పోటీ చేయడం లేదు. పోటీ చేస్తున్న నలుగురిలో ఇద్దరు స్వతంత్రపార్టీ తరపున, ఒకరు జన సంఘం తరపున, ఒకరు ఇండిపెండెంట్ గాను పోటీ చేస్తున్నారు.

ఎన్నికలలో పోటీ చేస్తున్న 37 మంది మాజీ మహారాజులలోను 24 మంది అధికార కాంగ్రెసు అభ్యర్థులు. నలుగురు జనసంఘం, అభ్యర్థులుగాను, ముగ్గురు స్వతంత్రపార్టీ అభ్యర్థులుగాను, అయిదుగురు ఇండిపెండెంట్లుగాను పోటీ చేస్తున్నారు. వీరిలో ఒకరు తెరుగుబాటు కాంగ్రెసువారి.

దొంగిలించబడిన దేవతా విగ్రహం తిరిగి స్వాధీనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : రాజస్థాన్‌లోని దోల్పూరు దేవాలయంనుంచి దొంగిలించబడిన కమలనాథస్వామి విగ్రహం రాజస్థాన్ పోలీసులు సి. బి. ఐ. సంయుక్తంగా జరిపిన అన్వేషణ కృషి ఫలితంగా క్రితం వారాంతంలో దక్షిణ ఢిల్లీలో పట్టుబడింది.

ఈ దొంగతనానికి సంబంధించిన ముగ్గురిలో — అంతా సోదరులే—ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఇది చాలా అందమైన విగ్రహం. రాముడు, మరో 23 దేవతా మూర్తులు దీనిపై చెక్కబడి వున్నవి. 8 లోహాలతో తయారు చేసిన విగ్రహం విది. కిలోబరువు 2వ్వర మణుగులు. దోల్పూరు మహారాజా 1857లో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్టు తెలుస్తారు.

ఫిబ్రవరి 9 వ తేదీ రాత్రి ఇద్దరు వ్యక్తులు భవాని ఆలయంలో తలదాచుకొంటామని చెప్పి అక్కడ మకాం పెట్టారు. ఆ రాత్రి విగ్రహాన్ని కొంగిలించి రెండుమైళ్ల దూరంలో ఇనుకలో పూడ్చిపెట్టారు. విగ్రహం పోయినట్లు ఆలయ పూజారి ఫిర్యాదు చేయగా రాజస్థాన్ సి. ఐ. డి. పోలీసు సూపరింటెండెంటు అమిత గుప్తా, సి. బి. ఐ. అధికారులు ఢిల్లీ పోలీసులతోడ్పాటుతో నేరస్థులను పట్టుకున్నారు.

భారత్‌పై అమెరికా అభాండం

రష్యా ఖండన

మాస్కో, ఫిబ్రవరి 20 : గత డిశంబరులో భారత, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధ సమయంలో చైనాపై రష్యా దూరం చేయగా, పాక్ క్రమిత కాశ్మీరును స్వాధీనం చేసుకోవాలని భారతదేశం భావించినట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని అని ప్రముఖ సోవియెట్ వ్యాఖ్యాత శ్రీ యూరి రుడకోవ్ నేడు చెప్పారు.

అమెరికా కాంగ్రెసుకు నిక్సన్ సందేశంపై ఆయన వ్యాఖ్యానిస్తూ, ఈ ఆరోపణలు అమెరికన్ పత్రికా రచయితలకే ఆగ్రహాన్ని కలిగించాయన్నారు.

పాకిస్తాన్ పోరాటం జరుపుతున్న ఏడున్నర కోట్ల బంగ్లాదేశ్ ప్రజలపై యాహ్యాఖాన్ సైనికులు జరిపిన ఘోర అత్యాచారాలను చైనా నాయకులు, అమెరికా నాయకులు ఎందుకు సమర్థించారో వివరించడంలో ఈ సందేశాన్ని ప్రచారేవారు అనేక చిక్కులకు లోనయ్యారని, భారత, రష్యాలపై నిరాధార ఆరోపణలు చేసి ప్రజల దృష్టిని మళ్లించాలని వారు చూశారని ఆయన అన్నారు

వాషింగ్టన్, ఫిబ్రవరి 20: అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చైనా పర్యటన తరువాత తాము చైనాలో పర్యటన జరుపాలని అడిగిన వెంటనే, సెనెట్ నాయకులు మైక్ మాన్స్ఫీల్డ్, హుగ్‌స్కాట్‌లు మొన్న ప్రకటించారు.

'భారత నౌకాదళ శక్తి ఇతోధికం కావాలి'

దేశరక్షణకు ఈ చర్య అవసరమని రాష్ట్రపతి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 20 : మన నౌకాదళాల శక్తిని సాధ్యమైనంత పెచ్చుగా పెంచాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వీలుగా దేశం ఎల్లప్పుడు సిద్ధపడి వుండాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చెప్పారు.

నేడిక్కడ జరిగిన నౌకాయుద్ధ ప్రదర్శనను తిలకించిన తర్వాత రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఇటీవల జరిగిన భారత్, పాక్ యుద్ధంలో మన నౌకా దళం ప్రదర్శించిన సాహసాన్ని ప్రశంసించారు.

దేశ భక్తి అంటే ఏమిటో మన నౌకాదళం వెల్లడించినదని, యుద్ధ విషయంలో గాని, క్రమశిక్షణలోగాని మన నౌకాదళం ఎవరికీ తీసిపోదని రుజువైనదని ఆయన అన్నారు.

భారత నౌకాదళం ఆట బొమ్మవంటి కాదని, భారత్‌తో ఏ దేశమైనా యుద్ధానికి తలపడితే దాన్ని ఎదిరించి అద్భుతంగా పోరాడగలదని రుజువైనదని కూడా శ్రీ గిరి పేర్కొన్నారు.

ఆరేడు మాసాల తర్వాత ఏమి జరుగుతుందో మనం చెప్పలేమని, అందువల్ల అప్రమత్తంగా వుండటం అవసరమని ఆయన రాష్ట్రపతి చెప్పారు.

నౌకా ప్రదర్శనలో వెయ్యి మందుగుండు పుంజాలు, పాక్ జలాంతర్గామి మూజి శిథిలాలు, బంగ్లాదేశ్‌లో పాకిస్తానీ నౌకాదళాధికారి లొంగిపోయిన మన నౌకాదళాధికారి వైస్ అడ్మిరల్ కృష్ణన్‌కు అందజేసిన ఆయుధాలు, నుంచుగుండు సొరంగపు మొదలైనవి. వీటిలో వున్నాయి.

మూజి విశాఖ నగరంలో ఎలా పతనమైనదీ వివరించే పటం కూడా ప్రదర్శించబడింది. అమెరికన్ గుర్రపులుగల జైట్ జాతెట్లు కూడా పట్టుబడినవి.

ఇంతకు ముందు విశాఖపట్నంలో ఈ ప్రదర్శనను పెట్టినప్పుడు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి తిలకించారు. నేడిక్కడ ప్రదర్శనను తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ప్రభృతులు చూచారు.

వైస్ అడ్మిరల్ కృష్ణన్ మాట్లాడుతూ మన దేశానికి మరిన్ని జలాంతర్గాములు, వివిధ రకాల యుద్ధ నౌకలు అవసరమని చెప్పారు.

మన దేశానికి గల సుదీర్ఘమైన తీర రేఖను కాపాడటానికి విస్తృతమైన నౌకా బలం కావలసి వున్నదని ఆయన అన్నారు.

అదనంగా నౌకా నిర్మాణ కర్మాగారాలు

నిపుణుల కమిటీ సిఫార్సు

కలకత్తా, ఫిబ్రవరి 20 : దేశంలో నౌకల నిర్మాణ కర్మాగారాలను విస్తరించజేసి, దేశంలో వదులైన బంగాళాఖాతంలోను నౌకాయానాన్ని ప్రత్యేకించి బంగ్లాదేశ్ అస్సాం పశ్చిమ బెంగాల్ మధ్య నౌకా రవాణాను పెంపొందించాలని ఆరుగురు నిపుణులతో ఏర్పాటైన కమిటీ సిఫార్సు చేసింది.

ఈ కమిటీవారు న్యూఢిల్లీలో ఫిబ్రవరి21 22 తారీఖులలో సమావేశమై తమ నివేదికను పూర్తి చేశారు.

కమిటీకి దేశీయ జల రవాణా కేంద్ర సంస్థ చైర్మన్ శ్రీ శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. నౌకలు నిర్మించేటందుకు దేశంలో ప్రభుత్వ ప్రయివేటు రంగాలు రెండింటితోను కలిపి మొత్తం 11 కర్మాగారాలున్నాయి. కాని దేశ అవసరాలకు అవి చాలవు.

బంగ్లాదేశ్‌నుండి పశ్చిమ బెంగాల్ మంచి అస్సాంకు 10 లక్షల టన్నుల సరుకులు రవాణా కావలసి వున్నవి. ఇందునిమిత్తం పెద్ద నౌకలు చాలా కావాలి.

'దినఫలం'

మేషం నూతన వ్యవహారాలకు :— ఫిబ్రవరి 21 సోమవారం మధ్యాహ్నం గం. 11.49 వరకు తిథి వుంటిది. తరువాత వుంటిదికాదు. నక్షత్రం వుంటిదికాదు. 22 మంగళవారం తిథి వుంటిదికాదు. నక్షత్రం వుంటిది.

ప్రయాణాలకు :— ఫిబ్రవరి 21 సోమవారం మధ్యాహ్నం గం. 11.49 వరకు తిథి వుంటిది. తరువాత వుంటిదికాదు. నక్షత్రం వుంటిదికాదు. (స్థిర యోగం సామాన్యం). 22 మంగళవారం తిథి వుంటిదికాదు. నక్షత్రం సామాన్యం(మాతంగయోగం మరణ [illegible] (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను).

జన్మదినఫలం :— ఫిబ్రవరి 21 — ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాలలో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. కాని కొందరుమంది వ్యక్తులతో అకారణంగా విరోధి ప్రయోగాలు రావచ్చును. కావలసిన డబ్బు సమకూరేటానికి అంతగా ఇబ్బందులు వుండవు. ఇబ్బందులు కలుగుతుంటాయి. ఉద్యోగంలో అనుకూలమైన నూతన మార్పులు రాగలవు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగం బాగుంటుంది. కుటుంబ వ్యవహారంలో కార్యభారం అధికమగుతుంటుంది. విద్యార్థులు సామాన్యంగా కృషి చేయాలి. కాగలరు.

21 2 72 సోమ వారం

ఈ సం. 1893 ఫాల్గుణమాసం 2

మేషం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాలవిషయంలో అభివృద్ధిని సాధించగలరు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం

ఇదివరకు మీ కార్యక్రమాల్లో నిర్లక్ష్యమైన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కృత్తిక నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

ఉద్యోగంలో పెద్దకుటుంబ కార్యభారాన్ని గమనిస్తారు. సహవాసముతో కూడిన వ్యవహారాల్లో లోకం చేసుకోవడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆర్ద్ర నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

పనియానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

మీకంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. పుబ్బ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

కన్య

అన్ని వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఉత్తర నక్షత్ర జాతకులకు మాత్రం జాగ్రత్త అవసరం.

తుల

కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. మీ ప్రయత్నాలకు అనుకోని ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. స్వాతి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

ప్రయత్నించిన ప్రతి పని సులువుగా నెరవేరుతుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనస్సు

కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన సందేహాలు కలుగుతాయి. నిజానికి తో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మూలా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

వ్యాపారంలో అదాయం పెరుగుతుంది. సహనముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం జాగ్రత్త అవసరం.

కుంభం

ఈ దినం మీ కార్యక్రమాల్లో అదాయం కంటే అదనపు అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగైన మార్పులు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. శతభిషా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేయగలరు. పుణ్య సాంగత్యం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

— మ. హే 5

ఆర్థిక, సాంఘిక లక్ష్యాల సాధనకు కొత్త కాంగ్రెస్‌కు వోటు చేయాలి

బొంబాయి సభలో శ్రీ సి. సుబ్రహ్మణ్యంవిజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 20 : పేదరికం, నిరుద్యోగం నిర్మూలన మున్నగు లక్ష్యాలు వాగ్దానాలు నెరవేర్చుట, అన్ని రాష్ట్ర ప్రభుత్వాల సహకారం లేకుండా ఒక్కకేంద్ర ప్రభుత్వానికి సాధ్యంకాదని కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం మొన్నరాత్రి ఉత్తరబొంబాయిలోని మాతుంగాలో జరిగిన పెద్ద బహిరంగ సభలో మాటాడుతూ పేర్కొన్నారు.

వ్యవసాయం, విద్య, పరిశ్రమలు మున్నగు ముఖ్యమైన జాతి నిర్మాణ కార్యకలాపాలు రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించ బడిన వని అన్నారు.

కొత్త కాంగ్రెసు విధానాలకు, ప్రధాన మంత్రి ఆశయాలకు అనుగుణంగా వుండే రాష్ట్ర ప్రభుత్వాలను ఏర్పరచుకోటం యీనాటిమన తీవ్ర ఆకాంక్ష అయివుంది అన్నారు.

విభిన్నాభిప్రాయాలు కలిగివుండే రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడితే, ఆపార్థాలకు తగాదాలకు కారణం అయి, సాంఘిక లక్ష్యాలు నెరవేరవు అన్నారు. అందుచేత ప్రధానమంత్రికి చేయూత నిచ్చే కొత్తకాంగ్రెసు అభ్యర్థులను గెలిపించ వలసిందని కేంద్రమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అమెరికా ప్రభుత్వపు రహస్య ఒప్పందాలు

కాంగ్రెసుకు ప్రతుల పంపాలని అధ్యక్షునికి సెనెట్ ఆదేశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 20: విదేశాలతో అమెరికా ప్రభుత్వం చేసుకునేరహస్య ఒప్పందాల ప్రతులను అమెరికన్ కాంగ్రెసుకు అధ్యక్షుడు పంపాలన్న తీర్మానాన్ని సెనెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఇట్టి రహస్య ఒప్పందం ప్రతులను సెనెట్ విదేశీ సంబంధాల సంఘానికీ, ప్రతినిధుల సభ విదేశీ వ్యవహారాల సం

వివిధ నియోజక వర్గాలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం

తాడికొండ

తాడికొండ, ఫిబ్రవరి 20 : ఇది ఒక మహా విస్తృతం. చారిత్రాత్మకమైన ఎన్నికలు జరుగబోతున్నవి. కుల, మత, వర్గ విభేదాలను నిర్మూలించి, సోషలిజం స్థాపనకై నడుంకట్టి దేశ భవిష్యత్తునే చక్కటి రూపురేఖలు దిద్దుతూ, ఇతర దేశాల మన్ననలు పొందుతున్న ప్రత్యేక నాయకురాలు మన ప్రియ తమ ప్రధాని ఇందిరాగాంధిని ముక్త కంఠంతో బలపరుచుటం ద్వారా కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి. అవకాశవాదులకు అవకాశ మివ్వకుండా, దేశ సమగ్రతకు అండగా నిలబడి, వివేకంతో మీ వోటు నిబడను గురించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నా"నని ఎన్నికల ప్రచార సందర్భంగా ఇర్పుట జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశమును ప్రారంభిస్తూ కేంద్ర మాజీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఎం. పీ. అన్నారు. రైతుకు గిట్టుబాటు ధరనిస్తూ, వీలైనంత పాగాకును కొనుగోలు చేయుటకు మొన్నటిరోజున వ్యాపారస్తులు గుంటూరులో ఒక ఒప్పందానికి వచ్చారని, ఇది తాత్కాలికమైన నిర్ణయమేనని, లోగడ తాము ప్రయత్నించిన పాగాకు బోర్డు ఏర్పాటుకు కొన్ని అడ్డంకులు వచ్చి ప్రస్తుతానికి ఆగిపోయినా, మరలా ఆ బోర్డును ఏర్పాటుచేయుటకు కృషి చేస్తున్నానని, ఆ బోర్డు ఏర్పాటైతే కాని రైతులకు శాశ్వతంగా న్యాయం చేకూరదని, శ్రీ రఘురామయ్య అన్నారు.

జిల్లా అడ్హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ పాలూరి సాంబశివరావు మాట్లాడారు.

ప్రముఖ పాగాకు వ్యాపారస్తులు శ్రీ వై. యస్. ప్రకాశరావు, ఇండియన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కొల్లూరి వెంకటేశ్వర్లు, నరిందె అధ్యక్షులు శ్రీ పిరిశెట్టి అప్పారావు, రూరల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ గోగినేని నాగేశ్వరరావు, శ్రీ పుండుపల్లి సుబ్బారావు, శ్రీ శ్యామల రామిరెడ్డి తదితరులు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరుతూ ప్రసంగించారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గడ్డె వెంకట రత్నయ్య ప్రసంగించారు.

శ్రీ నంబూరి చలపతిరావు ప్రసంగించారు.

మంగళగిరి

మంగళగిరి, ఫిబ్రవరి 20: మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెసు ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్య జరిపినారు.

ఈ సందర్భములో జరిగిన కార్యకర్తల సభకు శ్రీ మునగాల మాణిక్యం అధ్యక్షత వహించారు. ఈ సభకు నియోజకవర్గం నుండి అన్ని గ్రామాల కాంగ్రెసు కార్యకర్తలు విరివిగా పాల్గొనినారు. మంగళగిరి నగర అధ్యక్షులు గంగధరరెడ్డి, కాంగ్రెసు పేరుతో నమిలికి అధ్యక్షులుగా పట్టాభిరాం, ఈ రాత్రి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయడం చాలా విచారకరమన్నారు. అలాంటివారి మాటలకు మోసపోకుండా కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ తులాబండుల నాగేశ్వరరావుకు పవిత్రమైన వోటును యిచ్చి గెలిపించవలసినదిగా కోరారు.

శ్రీ కాండ్రు ఆదినేనుగారు నాయకులకు స్వాగతం చెప్పారు.

శ్రీ గోలి వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలలో ముఖ్యంగా కాంగ్రెసు కార్యకర్తలు చాలా గురుతరంగా పని చేసి కాంగ్రెసు అభ్యర్థిగా నాగేశ్వరరావును గెలిపించాలన్నారు.

శ్రీ అన్నెం సంజీవయ్యచౌదరి శ్రీ అన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి ఉపన్యసించగా శ్రీ ఎరపగడ ఆదినారాయణ వందన సమర్పణ చేశారు

నిడుబ్రోలు

నిడుబ్రోలు, ఫిబ్రవరి 20: కాంగ్రెసు పార్టీ సోషలిస్టు కార్యక్రమాల అమలు జరుపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అవసరమైన సహకారం ఉండాలని అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఒకే పార్టీ అధికారంలో ఉండాలని అన్నారు. సాంఘికమైన న్యాయాలు కృతకమైనవని సోషలిజం ద్వారానిని నిర్మూలించవచ్చునని కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ పాముర్తిపాటి అంజయ్య ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ నిధానాలు అమలు పరచడానికి రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పాటు కావడం అవసరమన్నారు.

మా జి వీ డు

మాజివీడు, ఫిబ్రవరి 20: మాజివీడు నియోజకవర్గములో కాంగ్రెసు ఎన్నికల ప్రచారము నియోజక వర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మేకా రంగయ్యప్పారావు ప్రారంభించారు. తాండాలలో కాంగ్రెసు కార్యకర్తలు అభిమానులు, పెద్దల సమావేశము శ్రీ రంగయ్యప్పారావు అధ్యక్షతన జరిగింది. ప్రజలందరూ మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వమును బలపరచవలసిన అవసరము ఎంతో వుందని కావున కార్యకర్తలు, పెద్దలు అందరూ కృషి చేసి కాంగ్రెసు విజయమునకు తోడ్పడవలసిందిగా కోరారు.

అప్పనపల్లి సర్పంచి సాంబమూర్తి, శ్రీ దేవినేని రాజారావు, శ్రీ పుప్పులపాటి రామయ్య, తుక్కులూరు సర్పంచి శ్రీ పొనుగంటి సాంబారావు, బావులపాడు సర్పంచి శ్రీ గోగినేని రామేశ్వరరావు, కుటూరు సర్పంచి శ్రీ మత్తే నాగయ్యలు కాంగ్రెసు విజయమునకు కృషి చేయవలసినదిగా కార్యకర్తలను కోరారు. బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ [illegible] కార్యక్రమాలు [illegible] చేశారు.

శ్రీరంగయ్యప్పారావు తాలూకా యువజన [illegible] ఇచ్చారు.

కాంగ్రెసు కార్యాలయ నియోజకవర్గ ప్రధాన ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు. ఈ సభకు కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ దయాళజక్రవర్తి శ్రీ అప్పారావులు స్వాగతము చెప్పారు.

గంటూరు జిల్లాలో కొందరి కాంగ్రెసు వాదుల చర్య

రాష్ట్ర యువజన కాంగ్రెసు నాయకుడు లక్ష్మారెడ్డి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 20 : గుంటూరు జిల్లాలో కొందరు కొత్త కాంగ్రెసువాదులు ఇండిపెండెంట్ అభ్యర్థులను బలపరుస్తున్నట్లు పుకార్లు బయలుదేరాయని అందువల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు వెంటనే గుంటూరుజిల్లా విజ్ఞప్తి ప్రత్తిపాడు, సత్తెనపల్లి, గుంటూరు, రేపల్లె, తెనాలి వంటి నియోజక వర్గాలలో బహిరంగ సభలలో ప్రసంగించి కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని గుంటూరుకు చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ తిప్పారెడ్డి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

బలపరచవలసిన సంస్థేమానికి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రిని కూడా పోటీ పెట్టి ఆయనకు వ్యతిరేకంగా కొందరు పూనుకోవటం, తమకు ఎంతో ఆశ్చర్యం కలిగిస్తోందని, శ్రీ లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గుంటూరుజిల్లాలో చాలామంది కాంగ్రెసు వాదులు పత్రికాముఖంగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేయటం తాత్కాలికమని స్వాతంత్ర్య సమరంలోను అనేక జాతీయ ఉద్యమాలలోను అగ్రశ్రేణిలో నిలిచిన గుంటూరుజిల్లాలో యీనాడు అందరు సమైక్యంగా కృషి చేసి కాంగ్రెసు అభ్యర్థుల నందరిని గెలిపించవలసిన బాధ్యత కాంగ్రెసు వాదులపై ఉందని ఆయన హెచ్చరించారు.

వేలాంలో తిరుగుబాటుదార్లపై క్రమశిక్షణ తప్పి తమకుని కాంగ్రెసు ప్రతిష్ఠ పెంపొందించుటకు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు, ముఖ్యమంత్రిని ఆయన అభినందించారు.

కాంగ్రెసు అభ్యర్థులకు సీ పీ యువజన కాంగ్రెసు మద్దతు

విజయవాడ, ఫిబ్రవరి 20: విజయవాడ సీపీ యువజన కాంగ్రెసు కమిటీ కార్యకర్తల సమావేశం ఆంధ్రరత్న భవనంలో శ్రీ పి. వేణు నాయకుల అధ్యక్షతన సమావేశమై రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో యువజన కాంగ్రెసు కార్యకర్తలు హృదయ పూర్వకంగా కృషి చేసి కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల అందరి విజయానికి దోహదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

నేను తిరుగుబాటు దారును కాదు

డా. టీ.వి.ఎస్. స్పష్టీకరణ

విజయవాడ, ఫిబ్రవరి 20 : అభ్యర్థుల నిర్ణయం విషయంలో కాంగ్రెసు పరిషత్ వర్గం నిర్దేశించిన ఆదేశక సూత్రాలన్నింటికీ తమ అభ్యర్థిత్వం కట్టుబడే వుందని అందువల్ల తాను తిరుగుబాటుదారు కాదని డా: టీ. వి. ఎస్. చలపతిరావు ఈ రోజు జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో స్పష్టం చేశారు.

అధికారం వుందికదా అని నాయకుల సూచనా ఆదేశాలనేవి అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదని ఆయన హెచ్చరించారు.

1967 లో దరఖాస్తు పెట్టకుండానే అభ్యర్థిత్వం యిచ్చిన తమకు, యిప్పుడా దరఖాస్తు పెట్టకున్న నిరాకరించటానికి కారణాలేమిటని ఆయన ప్రశ్నించారు. తమ మీద ఏ విధమైన అరోపణలు లేవని తానన్న సభలోను, బయటా తమ కృషిని అందరు ప్రశంసించారని ఆయన నిశ్చయం చేశారు.

ఒక వేళ తనకు అభ్యర్థిత్వం యివ్వటం యిష్టంలేక పోతే తనకంటే మంచికాంగ్రెసు వాదికి అభ్యర్థిత్వం యివ్వమని తాను కోరానని కాని, కేబినెట్ స్థాయికి అభ్యర్థిత్వం యివ్వటం కాంగ్రెసుకు అగౌరవం చేకూర్చుటమే అని ఆయన పేర్కొన్నారు.

---:o:---

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

పశ్చిమగోదావరి కలెక్టరు విజ్ఞప్తి

ఏలూరు, ఫిబ్రవరి 20 : జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. ఆర్. గోవిందరాజన్ ఇన్నుట అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ రాబోవు శాసన సభ ఎన్నికలలో కుల తత్వ ప్రదేశాలను అశాంతియుత వాతావరణాన్ని, వ్యాధులు పెరుగకుండా ప్రయత్నాలు విరోధించాలని వారి సుజ్ఞేశించి కోరారు. పోటీదారు ఎట్టి ఎన్నికల చిహ్నాలు, నినాదాలు లేవి గుర్తింపు కార్డులు యివ్వడానికి వారు అంగీకరించారు.

జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగాను, శాంతియుతంగాను జరిగేలా చూడాలని కోరుతూ అన్ని పార్టీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

గుంటూరు హిందూకాలేజీలో ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఆంధ్రప్రదేశ్ కాలేజీల ఇంగ్లీషు, తెలుగు అధ్యాపకుల సమావేశాలు జరిగాయి. 31 కళాశాల విద్యార్థి ప్రతినిధులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఆ సందర్భంలో వారందరితో తీసిన ఫోటో ఇది.

ఎన్నికల్లో మితవాద కమ్యూనిస్టుల ద్వేయం

శ్రీ బసవపున్నయ్య ఆరోపణ

విజయవాడ, ఫిబ్రవరి 20: అన్ని రాష్ట్రాలలోను ప్రతిపక్షంఅంటూ లేకుండా కాంగ్రెసు విజయం సాధించాలని కాంగ్రెసు నుపోవాదులు కృషి చేస్తుండగా అందుకు దోహదం చేస్తూ అనేక రాష్ట్రాలలో రాజీపడి కాన్సిస్టెంట్ సాధించుకున్న మితవాద కమ్యూనిస్టు పార్టీ మన రాష్ట్రంలో వారికి కోరినన్ని సీట్లు లభించనందున కాంగ్రెసుతో పోటీ చేస్తామని చెప్పటం హాస్యాస్పదం అని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సెంటర్ బ్యూరో సభ్యులు శ్రీ మాకినేని బసవపున్నయ్య నేడిక్కడ కొత్తపేట కాకులో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అధ్యర్థి ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవం చేస్తూ స్పష్టం చేశారు.

పార్టీ అభ్యర్థి శ్రీ బత్తా రాములు ప్రసంగిస్తూ మితవాద కమ్యూనిస్టు పార్టీ అందరితో పోటీ చేస్తున్న శ్రీ తుమ్మల సోమరాజు యిదివరలో తమ పార్టీ తరపునే పోటీ చేశారని, యిప్పుడు పార్టీనుండి బయటకు వచ్చి పార్టీతో పోటీ చేస్తూ ప్రతి చిన్న విషయంలో తగాదాకు వస్తున్నారన్నారు. ఈ సభకు పిర్యాదులు చేసుకుంటున్నప్పుడే ఆయన వారిని కడుతున్నారని ఆరోపించారు.

---:o:---

కర్నూలులో జనసంఘం ఎన్నికల సభ

కర్నూలు, ఫిబ్రవరి 20 : అఖిల భారత జన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మంటర్ సింగ్‌ఖండారీ నిన్న యిక్కడ ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ, కేంద్రంలో మారినట్లుగానే రాష్ట్రాలలో కూడా భావ సారూప్యం గల ప్రభుత్వాలు వుండాలన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మాటలను విని తప్పుదోవ పట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల సమస్యకు కేంద్రం సమస్యతో ఏంటి సంబంధం లేదన్నారు. కర్నూలు జన సంఘం అభ్యర్థి శ్రీ మల్లిఖార్జున శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. స్వ. వి.

చీరాల పట్టణంలో సిమెంటు రోడ్లు

లక్షా 73వేలు ఖర్చుపెట్టాలని పురపాలకసంఘ బడ్జెట్‌లో ప్రతిపాదన : సభ్యుల ఆమోదముద్ర

చీరాల, ఫిబ్రవరి 20 : 1972—73 సంవత్సరంలో చీరాల పట్టణంలో రు 173800 ల వ్యయంతో సిమెంటు రోడ్లు వేయడానికి పురపాలక సంఘంవారు సంకల్పించారు. రు 174 వేల వ్యయంతో దుకాణాలు నిర్మించాలని, రు. 84200 వ్యయంతో విద్యా సంస్థల మెరుగు పరచాలని కూడా సంకల్పించారు.

పురపాలక సంఘ భవనం అభివృద్ధికి రు 77 వేలు, విటలోగర్ మంజిలీవారి విర్మాణం పథకానికి రు. 45 వేల రోడ్లు వెడల్పుకు రు 30 వేలు, అభివృద్ధి పథకాలకు స్థలాల సేకరణకు రు 30 వేలు ఖర్చు పెట్టవ సంకల్పించారు.

ఇటీవల జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్ శ్రీ ఎ. ఆర్. కె. రెడ్డి అధ్యక్షత వహించారు. 1971—72 రివైజ్డు బడ్జెట్‌ను 1972—73 బడ్జెట్ అంచనాలను ఆమోదించారు.

సవరించిన లెక్కల ప్రకారంది సంవత్సరం రు 270225 లోటుతో ప్రారంభమై రు 488668 లోటుతో ముగిసింది.

1972—73 లో కూడా సాధారణ జాతా కింద రు 683342 ల లోటుతో బడ్జెట్ అంచనాలు ప్రతిపాదించడం జరిగింది. రాబడి జాతాలో రు 1377078 లను, ఖర్చు జాతాలో రు 1572252 లను పరిగణలోకి తీసుకున్నారు.

శ్రీ ఎరిగే పద్మశ్రీంద రు 68725 ల రాబడి వస్తుందని భావించగా రు 92745 ల ఖర్చు పెట్టవలసి ఉంటుందని భావిస్తున్నారు. మూడు ఉన్నత పాఠశాలల నిర్వహణ మంచిది పార్టీకి తలకు మించిన భారంగా తయారయింది. ప్రభుత్వంనుండి బకాయిలు గ్రాంటులు అభిప్రాయపడి సూచించి పెట్టబడి పనులపై ఖర్చుపెట్టవద్దని చీరాల పురపాలక సంఘాన్ని ప్రభుత్వం ఆదేశించింది. ముందు అనుమతి లేకుండా కొత్త వారిని నియమించరాదని కూడా పురపాలక సంఘాన్ని నిర్దేశించారు. (స్వ.వి.)

అంబవరం గ్రామంలో పసిబాలిక సజీవ దహనం

53 ఇండ్లు పరశురామ పీఠి

మార్కాపురం, ఫిబ్రవరి 20 : గిద్దలూరు తాలూకా అంబవరం అనే చిన్న గ్రామంలోని 53 ఇళ్లు మొన్నటిదినం అగ్నికి ఆహుతి అయినవి. పేద కూలీ జనం నిరాశ్రయులైనారు. ఒక ఇంటిలో పసిబిడ్డ ఇంకొక ఇంటిలో పడుకోబెట్టిన మూడు సంవత్సరములబాలిక అక్కడి కక్కడే మరణించింది. ఆ చిన్న గ్రామంలోని పురుషులు, కొంత మంది స్త్రీలు పొలములో పనులకు వెళ్లారు. విపరీత పవనము వాటిల్లినది. ఈ వార్త మన్ను వెంటనే స్థానిక డిప్యూటీ కలెక్టర్ శ్రీ కె. వేంకటరం అగ్రహారానికి వెళ్లి అగ్ని బాధితులను, బాలికను పోగొట్టుకొన్న కుటుంబమును పరామర్శించారు. ఇంటింటికి రు.50 చొప్పున ఉపశమనగా ఇవ్వగా, తక్కిన నిధులు మంగా రు. 50 లను ఇవ్వవలసిందిగా సిఫారసు చేశారు. బాలికను కోల్పోయిన కుటుంబ మనకు రు. 250 ల ధన సహాయ మొనర్చుటకు కూడా ఏర్పాటు చేశారు. శ్రీ వేంకటరం ప్రత్యామ్నాయమున సిద్దబారు రోమన్ కేథలిక్ మిషనరీ వారు ధాన్యమును, కొనలోలు రోమన్ కేథలిక్ మిషన్‌వారు బట్టలను పంపిణీ చేశారు. ఆయన ఇదే కాకుండా గృహ నిర్మాణమునకు నిధికి వస్త్ర కలవ వగైరా సామానులను కూడా తెచ్చుకొనుటకు ఏర్పాట్లు చేశారు.

మహోజ్వాల గ్రంథావిష్కరణ

నర్సాపురం, ఫిబ్రవరి 20 : భమ్మిడిజిల్లా చర్ల ఉన్నతపాఠశాల ఆవరణలో నిర్వహించిన శ్రీ డి. సుందీశ్వరుడుచే శ్రీ మీసాల సూర్యనారాయణ రచించిన "మహోజ్వాల" గ్రంథావిష్కరణ జరిగినది.

శ్రీయుత పి. వి. ఆర్. స్వామి నిర్వహిక సమర్పించారు.

శ్రీయుతులు సి. ఆర్. రాజు, పూజూరి సత్యనారాయణమూర్తి, బి. బ్రహ్మానందం జి. సత్యనారాయణలు ప్రసంగించారు.

శ్రీ మహోజ్వాల సంపుట సమర్పణ చేశారు. పిఠాపురం వారి "మహోజ్వాల" నాటిక ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమం ఏజిస్ సాహితీ సమితి నిర్వహించింది.

---:o:---

బందరు, ఫిబ్రవరి 20: స్థానికవర్తకుడు శ్రీ పులుపర్తి విశ్వనాథం (55) మొన్న ఉదయం యిక్కడ మరణించారు. భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. స్థితిగంతో అన్ని పెళ్ళి దురాశాలు మొన్న మునిసిపాలిటీ వారు. (స్వ.వి.)

పాఠశాల విద్యార్థుల కళా నైపుణ్యం

తూర్పు గోదావరి జిల్లాలో అంతర్ పాఠశాల పోటీల ఫలితాలు

కాకినాడ, ఫిబ్రవరి 20 : తూర్పు గోదావరి జిల్లా పరిషత్‌వారు నిర్వహించిన అంతర్ పాఠశాల సంగీత, జానపద, కథా, దస్తూరి, పత్రికా, ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం పోటీలలో ఈ దిగువ వారికి బహుమతులు లభించాయి.

సంగీతం : సీనియర్సు మొదటి బహుమతి వి. శంకరరావు (రాజమండ్రి) రెండవ బహుమతి ఎం. వి. రమణ (రాజమండ్రి).

జూనియర్సు : మొదటి బహుమతి వి. వి. కృష్ణంరాజు పదవతరగతి (అత్తిలి) రెండవ బహుమతి వి. రాజేంద్ర (సర్కారు చిల్డ్రన్స్ మిడియల్ స్కూలు రాజమండ్రి)

గ్రూపు డాన్సు

ప్రథమ బహుమతి : జడ్. పి. బాలికోన్నత పాఠశాల (తుని) ద్వితీయ బహుమతి : జడ్. పి. ఉన్నత పాఠశాల (పి. గన్నవరం.)

డాన్సు

ప్రథమ బహుమతి : జి. వి. కృష్ణబాయి ఎం. జి. హైస్. పాఠశాల—కాకినాడ. ద్వితీయ బహుమతి : పి. జ్యోతి కె. జి. ఎం. బాలికోన్నత పాఠశాల రామచంద్రపురం. ప్రత్యేక బహుమతి : కె. సుబ్బలక్ష్మి, రాజమండ్రి.

మోనో—నటన

ప్రథమ బహుమతి : పి. విజయ శారద ఎస్. డి. బి. ఎ. పి. జి. హైస్. పాఠశాల, అనపర్తి. ద్వితీయ బహుమతి : కె. సుబ్రహ్మణ్యం, సెంట్రల్ జైల్ ఉన్నత పాఠశాల, రాజమండ్రి.

నాటికలు

సంస్కృతం : మొదటి బహుమతి : ఎం. ఎస్. ఎం. పి. సంస్కృత ఉన్నత పాఠశాల, కాకినాడ. ద్వితీయ బహుమతి : జడ్. పి. ఉన్నత పాఠశాల, పిఠాపురం. ప్రత్యేక బహుమతి : ఎస్. ఆర్. కె. పి. హైస్. పాఠశాల, పిఠాపురం. ద్వితీయ బహుమతి : ఎస్. బి. ఎ. పి. హైస్. పాఠశాల, అనపర్తి.

నాన్‌స్టాప్ : ప్రథమ : జడ్. పి. హైస్. పాఠశాల, జి. మామిడాడ. ద్వితీయ బహుమతి జడ్. పి. హైస్. పాఠశాల, వాకతిప్ప.

మిమిక్రీ

ప్రథమ : జడ్. పి. హైస్. పాఠశాల, ఆలమూరు. ద్వితీయ : జడ్. పి. హైస్. ఉన్నత పాఠశాల, పిఠాపురం.

హరికథ

ప్రత్యేక బహుమతి : ఎస్. కృష్ణబాయి, ఎం. జి. ఎం. పి. సంస్కృత ఉన్నత పాఠశాల, కాకినాడ.

దస్తూరి

ప్రథమ : పి. సత్యనారాయణ (యు. కొత్తపల్లి)

ద్వితీయ : వి. చంద్రారావు పి. గన్నవరం.

సంగీతం

శాస్త్రీయం : సీనియర్—ప్రథమ : ఎస్. వి. సుబ్బలక్ష్మి (అమలాపురం) ద్వితీయ : జూనియర్సు—ప్రథమ : పి. ఉమ్రాణి పి. బి. ఎం. టి. గ్రామర్ పాఠశాల, కాకినాడ.

లలిత సంగీతం : సీనియర్స్ ప్రథమ : బి. రాజరాజేశ్వరి. (రామచంద్రపురం) ద్వితీయ : బి. విజయలక్ష్మి పి. ఆర్. జి. హైస్. పాఠశాల, కాకినాడ.

జానపదనృత్యం—ప్రథమ : ఎం. శకుంతల (తుని), ద్వితీయ : సి. ఉమ్రాణి (కాకినాడ)

భక్తిగీతాలు : ప్రథమ ఎస్. వి. సుబ్బలక్ష్మి (అమలాపురం)

ద్వితీయ : వి. శివస్వామి (పిఠాపురం)

ఇచ్చాపురం తాలూకా కార్యాలయం సిబ్బంది వర్షబహిష్కరి విశాలంగా రు 223లు ఇచ్చారు.

రు. 4న్నర లక్షల లోటుతో ప్రాథమిక విద్య నిర్వహణ

రాజమండ్రి పురపాలక సంఘం పరిస్థితి : రు. 21 లక్షలకు పైగా మునిసిపాలిటీకి ఋణాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 20 : రాజమండ్రి పురపాలక సంఘమువారు, తమ సమావేశ మందిరంలో చైర్మన్ శ్రీ పాతుల సీతారామరావు అధ్యక్షతన సమావేశమై 1970—71 సంవత్సరపు పరిపాలనా నివేదికను చర్చించి ఆమోదించారు.

నిరుపేద సంఘ విస్తీర్ణము 10.6 చదరపు కిలోమీటర్లు 1971 జనాభాలెక్కల ప్రకారము 165900 జనసంఖ్య, సంఘంలో ఎన్నికైన సభ్యులలో 28 జనరలు స్థానాలకూ 5 గురు మహిళలు, ముగ్గురు షెడ్యూల్డు జాతివారూ మొత్తము 36 మంది ఉన్నారు. నివేదికా సంవత్సరంలో 10 అసాధారణ సమావేశాలు 15 సాధారణ సమావేశాలూ 3 ప్రత్యేక సమావేశాలూ జరిపి, 471 అంశములు పరిష్కరించారు. సభ్యులు సగటున 86 శాతము సమావేశాలకు హాజరైనారు. సామాన్య పరిపాలనకుగాను రు. 185781లు ఖర్చయింది. అంతకు ముందు కన్నా రు 64 వేలు ఎక్కువయింది. అప్పులతిరిమ్మాయాలకో కూడా రు 14 వేలు ఎక్కువ మొత్తము రు 89 వేలయింది. అధ్యక్షుల గౌరవవేతనము రు.1800 సభ్యుల అలవెన్సులు రు 17720 ఖర్చయింది. రహదార్లు సి. పి. నర్సేసు 19 కి.మీ., బి. టి. నర్సేసు 54 కి. మీ., మెటలురోడ్లు 11.5 కి.మీ, మట్టిరోడ్లు 38 కి.మీ రహదార్లండి ప్రస్తావన సంవత్సరంలో ఆదనంగా పెరగలేదు. అభివృద్ధి లేదు.

విద్య : ప్రాథమిక పాఠశాలలు మున్సిపల్ యాజమాన్యములో 55 విద్యనేర్పుచు బడుతున్నాయి. 12600మంది బాల బాలికలు చదువుతున్నారు. 292 మంది ఉపాధ్యాయులున్నారు. ప్రాథమిక విద్య ధరరూపములో రు. 446392 లోటుతోనూ, నీటి సరఫరా మురుగునీటి విభాగము రు 1031581 లోటుతోనూ, టవున్ ప్లానింగు రు. 124609 లోటుతోనూ నిర్వహించబడుతున్నవి. నివేదికలో ఉన్నది.

తంగిరాపర కేంద్రము ద్వారా ప్రజా సౌకర్యార్థము 69 దూరవాణి యంత్రాలతో పని చేస్తున్నది.

పన్నులు : పన్నుల విధింపు అన్ని పన్నుల వసూలు రు 134లు, గత సంవత్సరం కంటె రు 5 ఎక్కువగా విధించారు.

అప్పులు : 1970—71 సంవత్సరం ఆఖరునకు మున్సిపాలిటీకి రూ 21 లక్షల 25 వేల 305 లు అప్పు ఉన్నది.

ఆడిటు : ఆడిటులో రు 25 లక్షల వ్యయంకై 877 ఆక్షేపణలు వచ్చినట్లూ, అందులో 99 మాత్రమే పరిష్కృతమైనట్లూ తెలుపబడింది.

అప్పులు : మున్సిపాలిటీ అప్పుల విలువ రూ 89 లక్షలుగా తేల్చారు. సెకండరీ విద్యలో ఆదాయముపై రూ 4 లక్షలు ఆదనంగా ఖర్చవుతూ ఉన్నట్లూ, జనరలు అక్కౌంటు విధుల మూలాన రు 30 లక్షలుంటే అదే పద్దు క్రింద ఖర్చు 26.5 లక్షలున్నది. ప్రాథమిక విద్య విభాగములో కూడా యేటా రు 50 వేలు ఆదాయంకన్నా ఖర్చు ఎక్కువ ఉన్నది. నీటి సరఫరా విభాగములో ఆదాయం పెరగ అదనంగా రు 2 లక్షలు ఖర్చవుతున్నది. మురుగునీటిపారుదల విభాగములో ఆదనంగా ఖర్చు ఒకలక్ష దాదాపు ఉన్నది. ప్రభుత్వం వద్ద నుంచి రావలసిన గ్రాంటులు బకాయిలున్నాయి.

నివేదికపై చర్చ ప్రారంభిస్తూ డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు నివేదిక అచ్చు ప్రతిలో ఉన్న 55 పేజీల్లోనూ ప్రతిపేజీలో వ్రాయబడిన నివేదికా భాగాల ప్రస్తావించి, పరిపాలనా నిర్వహణ ఎంత లోపభూయిష్టంగానూ, అలసతతో నిర్వహించబడుతున్నదని—అధికార్లు బయటకు తిరిగి సరియైన పర్యవేక్షణ చేయక పోవటం వల్ల మున్సిపాలిటీ చాల నష్టపోతున్నదనీ, పరిపాలన కుంటుపడుతున్నదనీ, ముఖ్యంగా యింజనీరింగ్‌విభాగపు స్థానంవిభాగాల నిర్వహణ లోపాలు స్పష్టంగా పేజీలవారీ చూపారు. అవగాహనా నిర్వహణా చాల అసమర్థంగా, నిర్లక్ష్యభావంతో నిర్వహించబడుతోందనీ, కొత్త ఆరోగ్య శాఖాధికారి యుగళములు సమర్థ కృషి చేసి దారిన పెట్ట గలరని ఆశిస్తున్నామన్నారు.

ప్రతిపక్షనాయకులూ, అధికార పక్షమను తోసివారూ సజ్జనుల సమ్మతి తర్వాత పాల్గొన్నారు. (స్వ.వి.)

గ్రామీణుల ఉపాధి కల్పనకు రెండేళ్ల ప్రాతిపదికపై పథకం

నర్సాపేట్, ఫిబ్రవరి 20: 1972—73, 1973—74 సంవత్సరాలలో పనులు అవి వ్యవస్థగా కొనసాగేటకు రెండు సంవత్సరాల ప్రాతిపదికపై గ్రామీణులకు ఉపాధిమార్గాలు దొరికి అభివృద్ధికర కార్యక్రమాలు జరుపుటకు రు 50 కోట్లు ఖర్చు కాగల ఈ పథకాన్ని అమలు జరుపడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమావేశం అయ్యారు. ఈ పథకం, సమూలంగా ఉద్యోగావకాశాలు విపరీతంగా ఉన్నవారికి కార్మికులకు ప్రధాన్యం ఉండే పనుల ద్వారా పేదలలోని అన్ని జిల్లాలలోనూ ఉపాధి కల్పించేటకు ఉద్దేశించబడినది.

ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి ఉత్తమమైన పద్ధతిని ఏర్పరచి విశ్వసనీయమైన కూడా పర్యవేక్షణతో పని జరుగుతుంది. నెల్లూరు (ప్రభుత్వం ఈ పథకం క్రింద కొన్ని ప్రాజెక్టులను తన వ్యవహారము దగ్గిర [illegible] ఈ పని చేయదగినదేనా అధికారులు పరిశీలించి చర్చిస్తారు.

కేంద్ర ప్రణాళికలో చేర్చబడిన ఈ పథకం.

ధర్మమజయించాలి

ధర్మం కోసమే మా పోరాటం నేడే ఈ ఉద్యమంలోపాల్గొనండి

'ధర్మవిజయము'

పి.బి.1654, సికింద్రాబాదు.3

విద్యా విషయము

[illegible] Theory and practical [illegible] ఇంగ్లీషులో నేర్పబడును. AMTC [illegible] వెల రు.6. పోబీరు రు.6.50 [illegible] Govt. Registration [illegible] AMTC, 30, N.V. St, Madras

భీమవరంలో స్త్రీ హత్య

భీమవరం, ఫిబ్రవరి 20 : భీమవరం మధ్యగా ప్రవహిస్తున్న యనమదుర్రు కాలువ గట్టున 50 సంవత్సరాల వయస్సు గల విధవ రాలు హత్య కావింపబడింది. బట్టలు పోలుకు కొట్టి గతాల ద

చైనాతో బంగ్లాదేశ్‌కు ఎలాంటి తగాదాలేదు

విదేశాంగ మంత్రి సమద్ ప్రకటన: పెకింగ్ నుర్తించు ఏక్షణంలోనైనా రావచ్చునని ఆశాభావం

ఢాకా, ఫిబ్రవరి 20 : చైనాతో బంగ్లాదేశ్‌కు ఎలాంటి తగాదా లేదని, చైనా ప్రభుత్వంతో ఒక్క అంగుళాన్నికూడా తాము కోరబోమని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి అబ్దుల్‌సమద్‌లాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ సమద్ పత్రికా గోష్ఠిలో మాట్లాడారు. చైనా మా దేశాన్ని ఎప్పుడుగుర్తించవలసివుంటుందనే అడుగగా ఏక్షణంలో కూడా గుర్తించవచ్చునని తాము భావిస్తున్నట్లుగా ఆయన సమాధానమిచ్చారు.

చైనా నిష్క్రమణం అంటే మా అందరికీ ఎంతో అభిమానం వున్నది. వారి నాయకుడు అయిన మావో పట్ల నాకు ఎనలేని గౌరవం వున్నది. వారి మార్గాల మీద మమ్మల్ని మమ్మల్ని ఎమిటో తెలియడం లేదు. పాకిస్తాన్ సైనిక పాలకుల రవుతీమూలకు ఎదుర్కొనుటకోసం బంగ్లాదేశ్ ప్రజలను తుడిచి పెట్టడానికి ప్రయత్నించినప్పుడు చైనా ప్రభుత్వ గొప్పదేశం పక్కన పాకిస్తాన్‌ను సమర్థించడం నిజంగా ఏంతోగానే వున్నది"అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ సేనలు మా దేశంలో ఏమి పోయాయో వచ్చి చూడవలసిందిగా ఈ దాడి కూడా మేము చైనీయులను ఆహ్వానిస్తున్నాము అని ఆయన చెప్పారు.

ప్రధాని షేక్‌ముజిబుర్‌రెహమాన్, పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టోల మధ్య సమావేశం అనేది పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించిన తర్వాతనే సాధ్యమని శ్రీ సమద్ పునరుద్ఘాటించారు.

షేక్‌ను కలుసుకోవాలని శ్రీ భుట్టో నిజంగా ఆశిస్తున్నట్లయితే, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం, సర్వసత్తాక ప్రతిపత్తి వాస్తవ మేనని బహిరంగ ప్రకటన చేయాలని ఆయన చెప్పారు.

షేక్‌ముజిబుర్‌రహమాన్‌ను కలుసుకోవడానికి భుట్టో సిద్ధంగావున్నారని పాకిస్తానీ వర్గాలు చెప్పినట్లు పత్రికలలో వచ్చిన వార్తలు ప్రత్యేక ప్రజాభిప్రాయాన్ని గందరగోళపరచడానికి ఉద్దేశించినవని ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ రక్షణ కోసం ఎక్కువ సొమ్మును అడుగుతున్నదని ఆయన అన్నారు. అన్ని దేశాలతో ముఖ్యంగా పొరుగు దేశాలతో మైత్రీ సంబంధాలను కలిగి వుండేవిధానాన్ని తాము అనుసరిస్తున్నామని, తమ పట్ల శత్రుభావంతో వుండే దేశాలతో కూడా మైత్రీ సంబంధాలను తాము కోరుతున్నామని ఆయన చెప్పారు.

తమ దేశం విదేశాంగ విధానం విజ్ఞత తత్వంతో కూడిన దని ఆయన పునరుద్ఘాటించారు. విజ్ఞత రాజ్యమయిన భారతదేశం బంగ్లాదేశ్ కోసం నిర్వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

ప్రపంచ రాజ్యాలన్నింటితో సంచలిత ప్రతినిధిగా ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకుంటామని, ఏ రాజ్య కూటమిలోగాని, సైనిక కూటమిలోగాని తాము చేరబోమని ఆయన ప్రకటించారు.

వలసత్వాన్ని, జాతి వివక్షను, సామ్రాజ్యవాదాన్ని తాము ప్రతిఘటిస్తామని ఆయన చెప్పారు.

పెక్కు ముస్లిం దేశాలు చాలా సరకు బంగ్లాదేశ్‌తో తాంతనప్రాయమయిన సంబంధాలను కలిగి ఉండాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చాయని, అయితే ఏదో ఒక కారణం చేత అవి బయటపడలేక పోతున్నాయని ఆయన అన్నారు.

ప్రపంచంలో ఇండోనేషియా తర్వాత బంగ్లాదేశ్ పెద్ద ముస్లిం రాజ్యమని, అయితే ప్రభుత్వ విధానంతో మతాన్ని తాము సమ్మిళితం చేయదలచుకో లేదని ఆయన అన్నారు.

ఇంతవరకు 42 దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించాయన్నారు. 30 కామన్వెల్త్ దేశాలలోను 12 దేశాలు తమకు గుర్తింపు ఇచ్చాయన్నారు.

విమోచన పోరాటం సమయంలో పాకిస్తాన్ దళాలు బర్మాను తీసుకొని పాలనకు సంబంధించిన విషయాల గురించి ప్రస్తుతం బర్మాలో పర్యటిస్తున్న తమ ప్రతినిధివర్గం ఆ దేశ ప్రభుత్వంతో సంప్రదించవలదని శ్రీ సమద్ చెప్పారు. బియ్యం కొనుగోలు గురించి సంప్రదింపులు జరిగినట్లు బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం బర్మా వెళ్లింది.

85వేల టన్నుల చక్కెర దిగుమతి

ఈ ఏడాది 85 వేల టన్నుల చక్కెరను దిగుమతి చేసుకోవాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం సంకల్పించింది.

సోవియెట్ సహాయం

ఘోరాసాల్‌లోని థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయడానికి రష్యా సహాయం కొనసాగుతుందని సోవియెట్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ బి. కె. పనీక్ నిన్న ఢాకాలో ప్రకటించారు. కేంద్రానికి రక్షణే ఇంజనీర్లను సాంకేతిక విద్యలను నేర్పించగలమని కూడా ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్‌కు విద్య దేశాల కొత్త సహాయం

దక్షిణాఫ్రికా సమితి, న్యూయార్క్, ఫిబ్రవరి 20 : సమితిలోని బహుజాతుల దేశాల ప్రతినిధులు నిన్న రహస్య సమావేశం జరిపి నప్పుడు, పెక్కు దేశాలవారు బంగ్లాదేశ్‌కు కొత్త సహాయాన్ని అందజేయడానికి వాగ్దానాలు చేశారు. బంగ్లాదేశ్ పునర్నిర్మాణంలో భారత్ చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్డ్‌హెయిమ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బంగ్లాదేశ్‌కు తరలింపు చర్యలు పడడానికి సుందరుగా సర్వసిద్ధ వేళలలో డెన్మార్క్, నార్వే, అమెరికాలు ఉన్నాయి.

అమెరికా కార్మిక సమాఖ్య విజ్ఞప్తి

బాల్‌టిమోర్, వర్జీనియా, ఫిబ్రవరి 20 : బంగ్లాదేశ్‌ను గుర్తించి, భారత్‌తో మైత్రి సంబంధాలను పునరుద్ధరించవలసినదిగా అమెరికా కార్మిక సంఘాల సమాఖ్య కార్యవర్గం నిన్న తమ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. చైనా మన్ని నిక్సన్ అనుసరిస్తున్న కత్తి విధానాన్ని సమాఖ్య ఒక తీర్మానంలో వివరించింది.

సెంట్రల్ సెంట్రాణ్యం—ధవాణాశాఖామంత్రి శ్రీ రాజబహదూర్‌కు, ఢిల్లీ ప్రదేశ్ హిందీ సాహిత్యసమ్మేళన్‌వారు, భారతరత్న పురస్కారం గురించి తన్నూ జరిపిన సమ్మేళనంలో ఒక షాడల్ రజతనౌకను బహూకరించారు. దానిని ఆయన ఈనెల 16వతేదీన వాకాదళాధిపతి అడ్మిరల్ శ్రీ ఎస్. ఎం. నందాకు అందజేస్తున్న దృశ్యం. ఉపమంత్రి శ్రీ వోం మెహతాను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

రాష్ట్ర సహకార బ్యాంకు ప్రగతి

మానేజింగ్ డైరెక్టర్ వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకుకు మహాదాయం లభించి వున్నదని, ఈ మూడు కేంద్రాలలో కూడా వ్యక్తిగతమైన డిపాజిట్లను విరివిగా స్వీకరించాయి. ఈ మహాజన శాఖలలోను మొత్తం డిపాజిట్లు 6 నెలలలోపలో 49.11 లక్షల రూపాయలనుంచి 50 లక్షల రూపాయలకు 1971 డిశంబర్ నాటికి అనగా ఒక ఏడాదినాటికి 66.33 లక్షల రూపాయల మేరకు పెరిగిపోయాయి.

ఈ బ్యాంకు కార్యకలాపాలను మానేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యన్ వివరిస్తూ, మూలధనం 526 లక్షల రూపాయలదాకా వున్నది. షేర్‌దనం 234.22 లక్షల రూపాయల దాకా వున్నది. ప్రభుత్వ వితరణం 68 లక్షల రూపాయల దాకా వున్నది.

చిరకాలంగా బ్యాంకులో సభ్యులుగావున్నట్లు వంటి భాగ్యదారులు బ్యాంకు నగదురూపంలో అప్పులు లున్నట్టానికి నిర్ణయించింది. సత, విద్యా విషయాల సంబంధాలయిన పథకాల నుంచి వచ్చిన ఫిక్సెడ్ డిపాజిట్‌ల పై అరశాతం వడ్డీ ఎక్కువ లున్నట్టానికి కూడా బ్యాంకు నిర్ణయించింది.

అయితే డిపాజిట్ మొత్తం 5 వేల రూపాయలు దాకా వుండాలి. రిజర్వు బ్యాంకునుంచి లూ బ్యాంకు ఋణాలు తీసుకో వడం తగ్గించింది.

1970—71 సంవత్సరం కాలంలో రుణాలు, అడ్వాన్సులు 107.06 లక్షల నుంచి 2310.22 లక్షల మేరకు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ లాండ్‌మార్ట్‌గేజి బ్యాంకుకు సగదు ఋణాల పరిమితిని 4 కోట్ల రూపాయల మేరకు మంజూరు చేయటం జరిగింది. విజయనగరం సహకార సెంట్రలు బ్యాంక్‌కి 135 లక్షల రూపాయల వరకు పరిమితిని మంజూరు చేయటం జరిగింది.

గిరిజన కో—ఆపరేటివ్ సంస్థకు వ్యవసాయ పంటల కాలానికి ఋణాలు నివిత్తం 40 లక్షల పరిమితిని మంజూరు చేయటం జరిగింది.

ధాన్యసేకరణ విషయంలో కూడా బ్యాంకు కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కు 75 లక్షల దాకా పరపతి పరిమితిని మంజూరు చేశారు.

మార్కెటింగ్ సొసైటీలకు యిచ్చిన ఋణాల మొత్తాలకు నింజూపులే విజయవాడ ఏలూరు సెంట్రల్ కో—ఆపరేటివ్ బ్యాంకులకు 52 లక్షల 42 లక్షల రూపాయలను ఆ పరుసలో లున్నట్టం జరిగింది.

సామ్యవాద సమాజ నిర్మాణంలో శాంతియుతంగా జరిగే మార్పుకు సహకారం

మైసూరు, గోవా సభలలో ప్రజలకు ప్రధాని ఇందిరాగాంధి విజ్ఞప్తి

పాపాజీ, గోవా, ఫిబ్రవరి 20 : సామ్యవాద వ్యవస్థ నిర్మాణానికి శాంతియుతంగా జరుగుతున్న మార్పులో సహకరించవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో అసమానత్వాలు దౌర్జన్యానికి, దారితీయగల వని ఆమె హెచ్చరించారు.

మైసూరులోను, గోవాలోను నిన్న జరిగిన బ్రహ్మాండమయిన ఎన్నికల సభలలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తూ, వోటు కోసం ప్రతి పార్టీ కూడా అనేకమయిన వాగ్దానాలు చేస్తాయని, వాగ్దానాలను నెరవేర్చగల స్తోమతు ఏ పార్టీకి వున్నదో ఆలోచించి ప్రజలు వోటును వేయాలనిచెప్పారు.

దేశాన్ని స్వయంసమృద్ధం చేయవలసిందిగా ఆమె కోరారు. ఇటీవల కాలంలో భారతదేశం వెలుపలనుంచి చాలాశక్తిమంతమైన శక్తులు తాకిడికి గురిఅయిదవి,అయినా ఎలాంటి ఇబ్బందులు వున్నప్పటికీ భారతదేశం స్వతంత్రవిధానాన్నే అవలంబించదలచుకొన్నదని ఆమె చెప్పారు.

విదేశీ సహాయం నిలచి పోవచ్చునని, మొదట తమిళంలోను తర్వాత కన్నడంలోను అనువదించవలసి వచ్చింది. ఒక వ్యక్తిని బట్టి గాక, పార్టీ విధానాలను బట్టి వోటు చేయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరులో ఒక పోట్రోగ్రాఫర్ దుర్గమాత, ఇందిరాగాంధి పోటో ఉన్న ఒక తైలవర్ణ చిత్రాన్ని ప్రధానికి బహూకరించారు.

పత్రికా గోష్ఠి

మైసూరు రాష్ట్రం పర్యటన ముగింపు సందర్భంగా బెంగుళూరులో జరిగిన పత్రికా గోష్ఠిలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తుత ఎన్నికల గురించి జోస్యం చెప్పడానికి నిరాకరించారు. ఎన్నికల సభలోనే స్థానిక సమస్యల గురించి ఎందుకు ప్రస్తావించడం లేదని అడుగగా సరి అయిన మార్గదర్శకత్వం ఉంటే ఈ సమస్యలను తేలికగా పరిష్కరించవచ్చునన్నారు. దేశం ఎదుర్కొంటున్న బృహత్తర సమస్యలకు స్థానిక సమస్యలనేవి చిహ్నాలు మాత్రమేనని, అందు చేత భూసంస్కరణల వంటి పెద్ద సమస్యల గురించి తాను ప్రస్తావిస్తున్నానని ఆమె వివరించారు.

బెంగుళూరు బ్రిగేడ్ గ్రౌండ్స్‌లో నిన్న జరిగిన సభలో శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ మైసూరులో విస్తృతంగా భూములు అమ్మ ఖాళీ చేయించడం జరుగుతోందని, దీనిని ఏ మాత్రం సహించ వీలులేదని హెచ్చరించారు.

బంగ్లాదేశ్, భారత్—పాక్ యుద్ధంవంటి సమస్యలతో కేంద్ర ప్రభుత్వం తల మునిగి వున్నప్పటికీ, నిరుద్యోగం, భూసంస్కరణలు వంటి సమస్య విషయంలో తన వాగ్దానాలను నెరవేర్చే బాధ్యతలను విస్మరించలేదని ఆమె చెప్పారు.

భూసంస్కరణల అమలుకు ఒక పథకం సిద్ధంగా వున్నదని, ఆర్డినెన్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దానిని అమలులోకి తేవచ్చునుగాని, రాష్ట్రాలలోని ప్రజా ప్రభుత్వాలు వాటిని అమలు పరచగలవన్న విశ్వాసం తనకు వున్నదని ఆమె చెప్పారు.

స్వావలంబన పొందవే మన లక్ష్యమని, అయితే ఇబ్బందులేవయినా వచ్చినప్పుడు కొన్ని మన్నులకు కొరత ఏర్పడవచ్చునని, ప్రజలు అలాంటి పరిస్థితిని ఎదుర్కోడానికి అలవాటు పడాలని ఆమె ఉద్బోధించారు.

దేశంలో బీదరికం నిర్మూలనకు ప్రతి పదికకు సమకూర్చడం జరిగిందని, ఈనాడు దేశం బీదరికం మూడేళ్లక్రితం వున్నంత తీవ్రంగా లేదని ప్రధాని అన్నారు.

మనం పట్ల ప్రజల దృక్పథం యావత్తూ మారాలని అల్ప రకాల మూడనమ్మకాలు తొలగి పోవాలని, లేదనే మనం ప్రగతిని సాధించ లేమని ఆమె చెప్పారు.

సోషలిజం, లౌకిక తత్వాల ద్వారా దేశంలో ప్రజా స్వామ్యాన్ని పటిష్టం చేయవలసిన అవసరం గురించి ఆమె నొక్కి చెప్పారు.

ఏ దేశం కూడా మతం ప్రాతిపదికగానో, బయటి సహాయం ఆధారంగానో నిర్మాణం కాజాలదన్నారు.

భారతదేశంలోని ప్రజలు బీదరికం, ఇతర ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇతర దేశాలు పురోభివృద్ధిలోతో పోల్చి చూసినట్లయితే హాయిగా బ్రతుకుతున్నారని కష్ట కాలంలో మనకు బలాన్ని ఇవ్వ మన సంప్రదాయాలే కారణమవ్వడమే ఇందులకు కారణమని ఆమె అన్నారు.

ఇతరుల సహాయంపై ఆధారపడడం వల్ల సంభవించే ఫలితాలను పాకిస్తాన్ పదిహేను సంవత్సరాల అమెరికా సహాయాన్ని తిరిగి పొందాలో అర్థంకాలేదో నిర్ణయించుకోవలసింది ఇస్లామాబాద్ ప్రభుత్వమేనని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

మనకు సంబంధించినంతవరకు మైత్రి ప్రాతిపదికపై ఇతరుల నుంచి సహాయం పొందడానికి సుముఖం సిద్ధమేనని, సహాయం చేసేవారు మనపై తమ విలువలను ఏవిధంగానయినా ఉపయోగించడానికి ప్రయత్నిస్తే, వారిచ్చే సహాయాన్ని మనం అంగీకరించబోమని ఆమె స్పష్టం చేశారు.

ప్రధాని ప్రసంగానికి రెండు భాషల్లో అనువాదం

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కోలారు బంగారు గనుల వద్ద జరిగిన సభలో ఆంగ్లంలో చేసిన ప్రసంగాన్ని కన్నడ, తమిళాలలోకి అనువదించారు.

పెద్ద మెజారిటీతో కాంగ్రెసు విజయం తథ్యం

శ్రీకాకుళంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20 : జరుగనున్న ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు బ్రహ్మాండమైన మెజారిటీతో విజయం సాధించగలదన్న ఆశాభావాన్ని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి వ్యక్తపరచారు. దేశం నుండి దారిద్ర్యాన్ని, వెనుకబడినతనాన్ని పారద్రోలాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలద్వారా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తన కార్యక్రమాల అమలు జరుపుతున్నదన్నారు. కాంగ్రెసు పార్టీకి ఎందుకు వోటు వేయాలో శ్రీకుళం జిల్లావారికి చెప్పవలసిన అవసరం లేదని పార్టీకి విజయం సమకూర్చవలసింది ప్రజలకు తెలుసునని ఆయన యిక్కడ పాతబస్టాండులో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీకాకుళం మునిసిపల్‌చైర్మెన్ శ్రీఖిల్లి వెంకటరావు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి సేవలను విద్యుత్ శాఖామంత్రి వి. కృష్ణమూర్తి నాయుడు ప్రశంసించారు. పంటధార ప్రాజెక్టు శ్రీకాకుళం జిల్లాకు వన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ మంజూరు చేశారన్నారు. యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శ్యామలరావు ప్రసంగించారు. రాష్ట్ర సమైక్యత కోసం కృషి చేసిన వ్యక్తిగా పేర్కొన్నారు.

300ల మంది కాంగ్రెసు కార్యకర్తలు నాయకులు, కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి డాక్ బంగ్లా వద్ద ఘన స్వాగతం చెప్పారు.

విద్యుత్‌శాఖా మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు, శ్రీ బి. రాజగోపాలరావు ఎం. పి., శ్రీ జి. శ్రీరాములునాయుడు, సమితి అధ్యక్షులు కాంగ్రెసు ఎం. పి. అభ్యర్థులు కాంగ్రెసు కార్యకర్తలు అక్కడ ఉన్నారు.(స్వవి.)

హెమియోపతి వైద్యము

హోమియోపతి వైద్య విధానములో నిలుగుతో సమర్థవంతమైన పోస్టల్ కోర్సు ఇస్తాడుము. ప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెమియోపతి,
27—1—24, బీలాటరోడ్,
గవర్నరుపేట, విజయవాడ—2.

గడివాడ విద్యుజ్జనితోటమ మహాశయులకు

—: విజ్ఞప్తి :—

మన ప్రియతమ భారత రత్న శ్రీమతి ఇందిరాగాంధి దేశంలో పేద రికము, నిరుద్యోగము నంతరింప జేయుటకు దీక్షా కంకణధారిణి ఉన్నారు. ఆమె సిద్ధాంతాలను శిరసావహించి, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో నుండి సేవ చేయుగల అవకాశమును నా కు కలుగజేయుటకు తమ పవిత్రమైన వోటును అవు—దూడ గుర్తుపై ముద్ర వేసి విజయము చేకూర్చ ప్రార్థన, జైహింద్.

వి దే యు డు

కటారి సత్యనారాయణరావు

ఒళ్లు నొప్పి?

ఒళ్లునొప్పి, ఆలుజులు, తలనొప్పి, వెజుకటా— పీడిని చప్పున చల్లగా తగ్గించుకోండి. దాదాపు ఉన్నదోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం కన్పిస్తుంది. 75 సంవత్సరాల పైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాలేసే పెద్ద సీసాలలోనూ, చిన్న రబ్బాలలోనూ కూడా దొరుకుతోంది. అమృతాంజనం 10 దౌషధాలు కలిసినది. కొప్పలను, ఆలుజులను చప్పున చల్లగా తగ్గిస్తుంది.
అమృతాంజన్ లిమిటెడ్

AMRUTANJAN Pain Balm

అమృతాంజనం
చప్పున పోగొడుతుంది!

హైదరాబాద్‌లో పాక్ గూఢచారి అరెస్టు

చండీఘర్, డెహ్రాడూన్‌లలో కూడా ముఠా కార్యకలాపాలు : కేసు దర్యాప్తు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : చండీఘర్, డెహ్రాడూన్, హైదరాబాద్‌లలో పాకిస్తాన్ గూఢచారుల ముఠా పనిచేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తెలియవచ్చింది.

ఈ సందర్భంలో రాష్ట్ర గూఢచారి శాఖ వారు హైదరాబాద్‌లో రమేష్‌నందర్, అజీజ్ అహమ్మద్, సంతూడీ తారకేశ్వరరావు, రంజిత్‌సింగ్‌ను అరెస్టు చేశారు.

పాకిస్తాన్‌లోని రావల్పిండిలో ఇంటర్ సర్వీసు గూఢచారి శాఖ వారు వారికి శిక్షణ ఇచ్చారు. వారు మరికొందరితో భారతదేశానికి అక్రమంగా ప్రవేశించారు.

రమేష్‌చందర్ పేరుతో మహమ్మద్ అక్బర్‌అలీ దావూద్ (హైదరాబాద్)తోట్పాటుతో ఒక నివాసార్థ సర్టిఫికెట్, తప్పుడు స్కూలు సర్టిఫికెట్ అతను సంపాదించాడు. అజీజ్ అహమ్మద్‌పై రాష్ట్ర గూఢచారి శాఖ వారు కేసు నమోదు చేశారు.

హైదరాబాద్ సి. ఐ. డి. వారి సహకారంపై ఆజీజ్ అహమ్మద్ సహచరులు అల్బికర్, రామచంద్రను సంగారెడ్డిలో అరెస్టు చేశారు. అక్కడకు రాష్ట్ర సి. ఐ. డి. అధికారులను పంపారు.

సి. ఐ. డి. క్రైం బ్రాంచి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మహమ్మద్ జీన్ మహమ్మద్ వ్యక్తిగత పర్యవేక్షణలో కేసు దర్యాప్తు సాగుతున్నది. హైదరాబాద్ సి. ఐ. డి. (స్పెషల్) ఇన్‌స్పెక్టర్ జనరల్ ఒక పత్రికా ప్రకటనలో పై విషయం తెలియజేశారు.

సచివాలయంవద్ద నిషేధాజ్ఞలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : ఆంధ్రప్రదేశ్ సచివాలయం చుట్టుపట్ల రేపటి మోటార్ దళారుల తోపాటు శాంతిభద్రతల డిప్యూటీ పోలీసు కమిషనర్ అనుమతి లేకుండా అయిదుగురు అంతకుమించి గుమికూడడాన్ని, పూరేగింపులు జరపడాన్ని హైదరాబాద్, సికింద్రాబాద్ పోలీసు కమిషనర్ నిషేధిస్తూ ఒక ప్రకటన చేశారు. ఈ నిషేధం ఫిబ్రవరి 21వ తేదీనుంచి ఫిబ్రవరి 25వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు అమలులో ఉంటుంది.

బాటేలు, ఈటెలు, కత్తులు, పదారులు, తుపాకీ వంటి ఆయుధాలు మొదలయిన వాటిని తీసుకుని వెళ్లడాన్ని కూడా నిషేధించారు. రాళ్లను తీసుకుని వెళ్లడం లేదా పేరించడం వంటి వాటిని కూడా నిషేధించారు. అయితే ఈ నిషేధాలు మతసంబంధమైన సంప్రదాయబద్ధమైన పూరేగింపులకు, విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందికి, సైనిక సిబ్బందికి, హోంగార్డులకు వర్తించవు.

మద్రాసు, ఫిబ్రవరి 20 : కొలంబో నుంచివిమానం మీద ఇక్కడికి వచ్చిన ఇద్దరు పోలీస్ బృందాలకు, వారివద్ద స్వాధీనపరచిన వివరాలు ప్రయాణ పత్రాలు లేనందున మీనంబాకంలోని అధికారులు వారిని అదుపులో వుంచుకున్నారు.వారివద్ద వున్న పత్రాల గడువు వారంరోజులకింద ముగిసింది.

పెద్ద పరిశ్రమ

సిరిగుప్ప - ఉజ్వల భవిష్యత్తుగల ఒక గ్రామము

మైసూరు స్టేట్, బళ్లారి జిల్లాలోని సిరుగుప్ప మరియు కాంప్లి, సింధనూర్, మాన్వి, కర్తిగి, గంగావతి, తదితర పరిసర ప్రాంతాలు 1974 కోసం ఎదురు చూస్తున్నాయి.

అంటే, సిరుగుప్పవద్ద కొఠారీవారి క్రొత్త చెరుకుగడ నరుకు యంత్రాగారం (ప్లాంటు) ప్రారంభించబడగల సమయం కోసం. ఈ ప్రదేశాలలో చెరుకు పండించే 18,000 ల పైబడిన కుటుంబాలు తమ భవిష్యత్తుకు ఆశాపూరితంగా ఎదురు చూస్తున్నాయి. కొఠారీ సుగర్స్ వీరి జీవితాలను మరికొంచం మధురంగా చెయ్యగలవు.

కొఠారీవారి ఈ క్రొత్త యంత్రాగారం ప్రథమ దశలో రోజుకు 2,000 టన్నుల చెరుకుగడను, కడపటి దశలో రోజుకు 4,000 టన్నుల చెరుకు గడను నరకగల కెపాసిటీ కలిగియుంటుంది. ఈ యంత్రాగారం ఖరీదు రు. 4 కోట్లు.

ఇది 2000 మందికి పని కల్పించటానికి తోడు ఈ ప్రాంతంలో చెరుకుగడ పండిస్తున్న 50,000 పై బడిన కుటుంబాలకు సాయపడగలదు.

కొఠారీ గ్రూపులో 3 బట్టల మిల్లులు, ఒక ఎరువుల ఫాక్టరీ, ఎరువుల అమ్మకపు సంస్థ. కాఫీ మరియు టీ ప్లాంటేషన్లు, కాఫీ క్యూరింగ్ వర్క్సు మరియు టెక్‌స్టయిల్ ఉపకరణాలను ఉత్పత్తిచేసే ఒక ఇంజనీరింగ్ యూనిట్ ఉన్నాయి. కొఠారీ గ్రూప్ సంస్థలలో 20,000 ల మంది పనిచేస్తున్నారు. వీటిలో సాలుసరి రు. 30 కోట్ల వ్యాపారం జరుగుతున్నది.

కొఠారీ అండ్ సన్స్‌వారు స్థాపించేందుకు ప్లాను చేస్తున్న ఇతర ప్రణాళికలలో రు. 16 కోట్ల పెట్టుబడితో ఒక టైర్ ఫాక్టరీ, రు. 3 కోట్ల పెట్టుబడితో ఒక గడియారాల ఫాక్టరీ మరియు రు. 1 కోటి పెట్టుబడితో ఒక బ్రూయరీ ఉన్నాయి.

కొఠారీ షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ KS కొఠారీ బిల్డింగ్స్, 20, నుంగంబాక్కం హైరోడ్డు, మద్రాసు-34

NAS-241 TG

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75228